veluturu telugu daily

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి నల్గొండ ఆదివారం 18.10.2026

సంపుటి : 9 సంచిక : 126

www. veluturu.com



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా గారికి ఇటీవల కంటి ఆపరేషన్ కావడం తో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్..

- హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 17

## అభిజీత్ దీప్కేకు బెయిల్

- పీస్ బాండ్‌పై సంతకం చేసిన తర్వాత విడుదల
- కొన్ని నిబంధనలతో కూడిన బెయిల్ మంజూరు

2



## జాగ్రత్తగా వినండి.. బంగ్లాదేశ్ కాదు భారత్

- ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు వార్నింగ్
- పాలన మార్పు కోసం పిలుపునిస్తున్న వారిని ఉద్దేశించి ఎక్స్‌లో పోస్ట్

2

# చిన్నారులకు అశ్లీల కంటెంట్‌పై నిషేధం




- ఆ ప్లాట్ఫార్మ్స్‌పై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశం
- నిబంధనలు ఉల్లంఘించే వారి కోసం భారీగా జరిమానాలు
- కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు సూచనలు

**పిల్లలకు హాని కలిగించే లైంగిక దోపిడీ కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి కంటెంట్‌ను పేవాల్ లేదా సబ్‌స్క్రిప్షన్ ద్వారా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అందించడం, అప్లోడ్ చేయడం, ప్రచారం చేయడం, ప్రసారం చేయడం జరగకుండా ప్రతి మధ్యవర్తిత్వ సంస్థ (ఇంటర్మీడియరీస్) చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం అక్టోబర్ 15న ఈ ఆదేశాలు జారీ చేసింది. పిల్లల లైంగిక దోపిడీ, వేధింపులకు సంబంధించిన కంటెంట్‌ను చైల్డ్ సెక్సువల్ ఎక్స్‌ప్లాయిటేషన్ అండ్ అబ్యూస్ మెటీరియల్‌గా పేర్కొంటూ, దానిని అరికట్టడంలో ప్లాట్‌ఫామ్‌లు, నియంత్రణ సంస్థలు తగిన చర్యలు తీసుకోవట్లేదని వ్యాఖ్యానించింది.**

న్యూఢిల్లీ, వెలుతురు అక్టోబర్ 17:

2024లోనే సుప్రీం కోర్టు ఈ అంశంపై ఆదేశాలు ఇచ్చినప్పటికీ, సోషల్ మీడియా సంస్థలు వాటిని సరిగా అమలు చేయడం లేదని ధర్మాసనం చీవాట్లు పెట్టింది. రెండేళ్లు దాటినా చెప్పుకోదగ్గ పురోగతి ఏం కనిపించడం లేదని, ఇటీవలి కాలంలో వచ్చిన వార్తలు పిల్లల భద్రతపై మరింత ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపింది. ప్రత్యేకించి ఈ హానికర కంటెంట్‌కు నేరుగా లింక్స్ ఇవ్వకపోయినా, సోషల్ మీడియా అల్గారిథంల ద్వారా పరోక్షంగా వాటిని ప్రచారం చేసి చట్టం నియంత్రణ తప్పించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని కోర్టు గుర్తుచేసింది. పిల్లల్ని రక్షించేందుకు రూపొందించిన POCSO (పోక్సో) చట్టంలోని సెక్షన్లు 15, IT చట్టంలోని సెక్షన్ 67దీ వంటి నిబంధనల అమలును తప్పించుకునే విధంగా ఇలాంటి కంటెంట్‌ను ప్రోత్సహించకూడదని స్పష్టం చేసింది.

### ఉల్లంఘిస్తే భారీ జరిమానా, అక్రమ ఆదాయం స్వాధీనం

ఇక సోషల్ మీడియా మధ్యవర్తులు సమాచార సాంకేతిక చట్టం నిబంధనల్ని ఉల్లంఘిస్తే భారీగా జరిమానాలు విధించే వ్యవస్థను రూపొందించే అంశాల్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వానికి అత్యున్నత న్యాయస్థానం సూచించింది. పెనాల్టీ మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు ఉల్లంఘన తీవ్రత, ఎంత కాలం కొనసాగింది, ఎన్ని సార్లు రిపీట్ అయింది, వార్షిక టర్నోవర్ వంటి అంశాల్ని పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేసింది. పేవాల్ లేదా ఇతర సబ్‌స్క్రిప్షన్ల ద్వారా నిషేధిత కంటెంట్‌ను నేరుగా లేదా పరోక్షంగా హోస్ట్ చేయడం, అప్లోడ్ చేయడం, ప్రచారం, ప్రసారం చేస్తే, ఆ కంటెంట్ ద్వారా సంబంధిత ప్లాట్‌ఫామ్ సంపాదించిన ఆదాయాన్ని తిరిగి స్వాధీనం చేసుకునే విధానం ఉండాలని కూడా ఆదేశించింది.

అక్రమ/నకిలీ కంటెంట్‌ను వేగంగా గుర్తించి తొలగించడానికి సాంకేతిక వ్యవస్థల్ని - మిగతా 2 లో..




## మరోసారి భగ్గుమన్న ఫ్రాన్స్..

### వీధుల్లో హింసాకాండ!

- పారిస్, లియోన్, మార్సెయిల్‌లో విధ్వంసం
- పోలీసులపై ఆందోళనకారుల దాడులు.. వాహనాలు, దుకాణాలకు నిప్పు
- విద్యారంగ సమస్యలతో పాటు ధరల పెరుగుదలపై నిరసనలు

పారిస్ (అంతర్జాతీయం), వెలుతురు, అక్టోబర్ 17

ఫ్రాన్స్‌లో విద్యారంగ సంస్కరణల కోసం మొదలైన ఆందోళనలు తీవ్రరూపం దాల్చాయి. విద్యార్థులు, కార్మిక సంఘాల నిరసనలకు విస్తృత మద్దతు లభించడంతో దేశవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శనివారం పారిస్‌తో పాటు లియోన్, మార్సెయిల్ తదితర నగరాల్లో నిరసనలు హింసాత్మకంగా మారాయి. పారిస్ నగర కేంద్రానికి సమీపంలో ఆందోళనకారులు ఓ కారుతో పాటు దుకాణానికి నిప్పుపెట్టారు.

వారిని చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయు గోళాలు, జలఫిరంగులు ప్రయోగించారు. - మిగతా 11 లో..

# మద్దతు ఇవ్వండి..!!

- ప్రొఫెసర్ కోదండరాంను కోరిన మహేష్ కుమార్ గౌడ్
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ




హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17:

తెలంగాణ జనసమితి (టీజేఎస్) కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ టీజేఎస్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, టీజేఎస్ పార్టీల మధ్య ఉన్న రాజకీయ భాగస్వామ్యం, పరస్పర సహకారం, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టీజేఎస్ భాగస్వామ్యంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి టీజేఎస్ వివిధ సందర్భాల్లో అందిస్తున్న మద్దతు, సహకారం రాజకీయంగా ప్రాధాన్యత కలిగి ఉన్నాయని తెలిపారు.

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ టీజేఎస్ ప్రధాన భూమిక పోషించాలని, కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు అందించాలని టీజేఎస్ నాయకులను కోరినట్లు వెల్లడించారు. ఎన్నికలతో పాటు ఇతర రాజకీయ సందర్భాల్లోనూ టీజేఎస్ కాంగ్రెస్‌కు సహకరిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం మేరకు ప్రొఫెసర్ కోదండరామ్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినట్లు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్, టీజేఎస్ పార్టీల మధ్య సమన్వయం, పరస్పర సహకారం కొనసాగాలని, రానున్న ఎన్నికల్లోనూ కలిసి పనిచేయాలని ఈ సమావేశంలో చర్చించినట్లు పేర్కొన్నారు.

## గోదావరి-కావేరీ లింకుతో తెలంగాణకు జలద్రోహం

- రేవంత్ మౌనం వీడాలి.. తెలంగాణ నీటి హక్కులను కాపాడాలి
- చంద్రబాబు ప్రతిపాదనలపై హరీశ్‌రావు ధ్వజం

11



## డిండి ఇపుడు కాకపోతే ఇంకెప్పటికీ కాదు

డాక్టర్ కంచుకట్ల సుభాష్ రాష్ట్ర కన్వీనర్ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం

నల్గొండ జిల్లాలో గత ఆరేడు దశాబ్దాల నుండి ఫ్లోరోసిస్ రక్కసికి భలే ఎందరో జీవచ్ఛేవాళ్లుగా మారి కాలగర్భంలో కలిసినారు కలిసిపోతున్నారు. శ్రీశైలం ఎడమ గట్టు స్వరంగం ద్వారా నల్గొండ జిల్లాకు త్రాగు సాగునీరు అందించుటకు 1980 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి టి .అంజయ్య శంకుస్థాపన చేసినారు నేటికీ ఆ స్వరము ప్రశ్నార్థకమే.

-నల్లగొండ జిల్లా వెలుతురు అక్టోబర్ 17

11





## దాండియా వేడుకల్లో విషాదం

- లైటింగ్ ట్రస్టర్లు కూలి విద్యార్థిని మృతి
- మరో విద్యార్థిని పరిస్థితి విషమం
- 20 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలు
- ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఘటన

11



# సినీ గమ్యస్థానంగా హైదరాబాద్

## భారతీయ సినిమాకు హైదరాబాద్‌ను ప్రధాన కూడలిగా తీర్చిదిద్దుతాం

- ప్రజా చైతన్యానికి యువ దర్శకులు కదలాలి
- బతుకమ్మ సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీక
- వాతావరణ మార్పులు, నీటి సంక్షోభంపై షార్ట్‌ఫిల్మ్‌లతో అవగాహన కల్పించాలి
- యువ సినీ ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం
- హైదరాబాద్ శిల్ప కళావేదికలో బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్ ఛాలెంజ్ అవార్డ్స్-2026లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17:**

యువ ఫిలిం మేకర్లు తమ సృజనాత్మకతతో సమాజాన్ని ఆలోచింపజేసే లఘు చిత్రాలను రూపొందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి సంక్షోభం వంటి సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. బతుకమ్మ పండుగలో రంగురంగుల పూలు ఎలా విరబూస్తాయో, యువ ఫిలిం మేకర్ల జీవితాలు కూడా విజయాలతో అలా వికసించాలని ఆకాంక్షించారు. యువ దర్శకులు మంచి కథలతో ముందుకు వచ్చి, వినోదంతో పాటు సమాజానికి మేలు చేసే చిత్రాలను రూపొందించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను కేవలం తెలుగు చిత్ర పరిశ్రమకే పరిమితం చేయకుండా, భారతీయ సినిమాకు ప్రధాన కూడలిగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ యువతలోని సినీ ప్రతిభను ప్రోత్సహిస్తూ, జాతీయ స్థాయిలో హైదరాబాద్‌ను ప్రముఖ సినీ గమ్యస్థానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరిగిన బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్ ఛాలెంజ్ అవార్డ్స్-2026 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భట్టి విక్రమార్క జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మకు ప్రతిరూపమని అన్నారు. వివిధ రంగులు, సువాసనలతో కూడిన పూలు ఒకచోట చేరినట్లుగా సమాజంలోని భిన్న వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చే వేడుక బతుకమ్మ అని పేర్కొన్నారు.

### హైదరాబాద్‌ను భారతీయ సినిమాకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతాం

తెలుగు చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌లోనే ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రతిభావంతులకు తగిన అవకాశాలు లేవనే అభిప్రాయం గతంలో ఉండేదని భట్టి విక్రమార్క అన్నారు. అయితే, ప్రస్తుతం తెలంగాణకు చెందిన పలువురు దర్శకులు, హీరోలు, నిర్మాతలు చిత్ర పరిశ్రమలో తమ ప్రతిభను చాటుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో సృజనాత్మకతకు కొదవలేదని, యువ ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే మరింత మంది ప్రతిభావంతులు వెలుగులోకి వస్తారని చెప్పారు. హైదరాబాద్‌ను భారతీయ సినిమా పరిశ్రమకు ప్రధాన గమ్యస్థానంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహా రాష్ట్ర మంత్రివర్గం ఈ దిశగా ఆలోచనలు చేస్తోందన్నారు.

### మూడు నిమిషాల్లో కథ చెప్పడమూ గొప్ప సృజనాత్మకతే

యువ దర్శకుల్లోని ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్ ఛాలెంజ్ నిర్వహించడం అభినందనీయమని ఉప ముఖ్యమంత్రి అన్నారు. మూడు గంటల సినిమాలో చెప్పగలిగే కథను కేవలం రెండు, మూడు నిమిషాల నిడివి ఉన్న షార్ట్‌ఫిల్మ్‌లో చెప్పడం ఎంతో సృజనాత్మకతతో కూడుకున్న విషయమని పేర్కొన్నారు. తక్కువ సమయంలో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ, తమ ఆలోచనను సమర్థంగా వ్యక్తీకరించగలిగిన యువ దర్శకులకు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పోటీలో అవార్డులు అందుకోని వారి చిత్రాల్లోనూ మంచి ప్రతిభ కనిపించిందని పేర్కొంటూ, అవార్డు రాకపోయినంత మాత్రాన నిరుత్సాహపడవద్దని యువ ఫిలిం మేకర్లకు సూచించారు. భవిష్యత్తులో ఎవరు గొప్ప దర్శకులుగా ఎదుగుతారో ఇప్పుడే చెప్పలేమని, అందరూ తమ సృజనాత్మకతను కొనసాగిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. యువ దర్శకులను ప్రోత్సహించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో షార్ట్‌ఫిల్మ్‌లు, పాటలు, జానపద గీతాలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, వ్యాసాలు తదితర విభాగాల్లో మొత్తం 29 అవార్డులతో యువ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సంతోషకరమన్నారు.

### వాతావరణ మార్పులపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

సినిమా వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే సందేశాలను అందించే సాధనంగా మారాలని భట్టి విక్రమార్క అన్నారు. ముఖ్యంగా రాబోయే రోజుల్లో వాతావరణ మార్పులు, సూపర్ ఎల్‌నినో ప్రభావాలు, ఉష్ణోగ్రతల పెరుగుదల, వర్షపాతంలో మార్పులు ప్రజల జీవనంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులపై ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయడంలో యువ దర్శకులు తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యే కథలతో, ఆకట్టుకునే దృశ్యాలతో షార్ట్‌ఫిల్మ్‌లు రూపొందించి ప్రకృతి పరిరక్షణ, నీటి పొదుపు, పర్యావరణ సమతుల్యతపై చైతన్యం కల్పించవచ్చన్నారు.

### నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

భవిష్యత్తులో నీటి లభ్యత కీలక సమస్యగా మారే ప్రమాదం ఉందని ఉప ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఆహార ధాన్యాల లభ్యతతో పోలిస్తే తాగునీటి నిల్వలు, వాటి సంరక్షణపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపాతం పరిస్థితులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, నీటి ఆవిరి పెరుగుదల వంటి అంశాలు భవిష్యత్తులో నీటి వనరులపై ఒత్తిడిని పెంచవచ్చని పేర్కొన్నారు. మనుషులు, పశువులు, పక్షుల తాగునీటి అవసరా లను తీర్చేందుకు అందుబాటులో ఉన్న నీటిని పొదు పుగా వినియోగించుకోవాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా ఎలా కాపాడుకోవాలి, వర్షపు నీటిని ఎలా ఒడిసిపట్టాలి, ప్రకృతిని ఎలా పరిరక్షించాలి వంటి అంశాలను కథాంశాలుగా తీసుకొని షార్ట్‌ఫిల్మ్‌లు రూపొందించాలని యువ దర్శకులకు విజ్ఞప్తి చేశారు.

### విద్యుత్ పొదుపుపైనా చైతన్యం అవసరం

రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, వాతావరణ మార్పుల ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించే కథాంశాలను కూడా యువ దర్శకులు ఎంచుకోవాలని సూచించారు. ప్రజల దైనందిన జీవితానికి ఉపయోగపడే సందేశాలను సృజనాత్మకంగా అందిస్తే షార్ట్‌ఫిల్మ్‌లు సామాజిక మార్పునకు దోహదపడతాయని పేర్కొన్నారు.

### కళలు, సృజనాత్మకతకు ప్రభుత్వ ప్రోత్సాహం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కళలు, సృజనాత్మకత పట్ల ఆసక్తి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి స్వయంగా ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో చదువుకున్న నేపథ్యంలో కళారంగంలోని ప్రతిభను ప్రోత్సహించే ప్రయత్నాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. యువతలోని ప్రతిభను గుర్తించి, వారికి అవకాశాలు కల్పించడం ద్వారా తెలంగాణ నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే దర్శకులు, కళాకారులు ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు.



## ప్రజాభవన్‌లో తెలంగాణ పంచాయతీ మాసపత్రిక ఆవిష్కరణ

### మంత్రి సీతక్క చేతుల మీదుగా ఆవిష్కరణ

**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17:**

తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ అభివృద్ధి, గ్రామీణ పాలనలో పారదర్శకత, ఉద్యోగుల సంక్షేమం లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ పంచాయతీ మాసపత్రికను రాష్ట్ర మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఆవిష్కరించారు.

ఈ మాసపత్రిక ద్వారా ప్రతి నెలా పంచాయతీరాజ్ శాఖలో జరిగే కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు, గ్రామీణాభివృద్ధి పనులు, ఉద్యోగుల సమస్యలు, విజయాలు, భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అందించనున్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి అవసరమైన నూతన ఆలోచనలు, సూచనలకు కూడా ప్రాధాన్యం కల్పించనున్నారు. డిజిటల్ సేవలకై పంచాయతీ కార్యదర్శులకు టాబ్‌లు కొరకు మనవి. ఈ సందర్భంగా అంబటి శ్రీనివాస్ విజ్ఞప్తి చేస్తూ, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ల్యాప్‌టాప్‌లు, టాబ్‌లు అందించాలని మంత్రి సీతక్కని కోరారు. డిజిటల్ సేవల ద్వారా గ్రామస్థాయిలో ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ ట్రిబ్యునల్ మెంబర్ నాగులూరి కృష్ణ కుమార్, తెలంగాణ పంచాయతీరాజ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు & తెలంగాణ పంచాయతీ మాసపత్రిక ఎడిటర్ అంబటి శ్రీనివాస్, TGIRD సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, డిప్యూటీ సీఈఓ వెంకన్న, డీఎల్పీఓ సతీష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేందర్, ఇటీసీ సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, అడ్వకేట్ శ్రీనివాస్ గౌడ్, రిపోర్టర్లు ఏ. తిరుపతి, గోపి, ఎంపీవోల సంఘం ప్రతినిధి రమేష్, ఎంపిడిఓ లు, ఎంపీఓ లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధం..

**మొదటి పేజీ తరువాయి:** వినియోగించాలని ధర్మాసనం ఈ సందర్భంగా సూచించింది. అన్ని ప్రముఖ సోషల్ మీడియా మధ్యవర్తిత్వ సంస్థలు తమ ప్లాట్‌ఫామ్‌ల నుంచి చిన్నారుల లైంగిక దోపిడీ కంటెంట్‌ను గురించి, తొలగించేందుకు వీలుగా పర్‌సెప్చువల్ హాష్ మ్యాచింగ్, యూఆర్‌ఎల్ లిస్టింగ్ వంటి సాంకేతికత ˘ల్ని ఉపయోగించేలా తగిన మార్గదర్శకాలు (ఎస్‌ఓపీ) రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ సీఎస్ఈఏఎంను గుర్తించి తొలగించడమే ఏకైక లక్ష్యంగా నేషనల్ హ్యాష్ అండ్ యూఆర్‌ఎల్ లిస్ట్ డేటాబేస్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది.

### పిల్లలకు ఇంటర్నెట్ అవసరమే

ఈ సందర్భంగా ఇంటర్నెట్‌ను వినియోగించే హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, ఆర్టికల్ 19 (1)(ఎ) ప్రకారం ప్రాథమిక హక్కులో భాగమని సుప్రీం కోర్టు పేర్కొంది. పిల్లలకు కూడా ఈ హక్కులు వర్తిస్తాయని, వారి భద్రతను కాపాడటం, వారి స్వేచ్ఛను గౌరవించడం రెండూ పరస్పరం విరుద్ధమైన అంశాలేమీ కావని తెలిపింది. పిల్లలు కొన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించకుండా చేసినంత మాత్రాన, వారు ఇంటర్నెట్ వినియోగాన్ని పూర్తిగా ఆపివేయరని ధర్మాసనం స్పష్టం చేసింది. అందుకే పిల్లలు ఇంటర్నెట్‌ను ఉపయోగించకుండా పూర్తిగా నిషేధించడం సమస్యకు పరిష్కారం కాదని, హానికర కంటెంట్ గుర్తించి, తొలగించి, దాని వ్యాప్తిని అడ్డుకోవడం కోసం అన్ని వర్గాలు సమన్వయంతో పని చేయాలని సూచించింది. పిల్లలకు సంబంధించిన అశ్లీల కంటెంట్‌ను చూడటం, డౌన్‌లోడ్ చేయడం వంటివి పోక్సో చట్టం, సమాచార సాంకేతిక చట్టం కింద నేరాలుగా పరిగణించనున్నట్లు సుప్రీం కోర్టు 2024 సెప్టెంబర్ 23న పేర్కొంది.

# మూడు దశల్లో సమగ్ర భూ సర్వే

- 285 గ్రామాల్లో సర్వే పూర్తి.. అభ్యంతరాల స్వీకరణకు నోటీసులు జారీ
- వచ్చేనెల చివరినాటికి మొదటి దశ పూర్తికి సన్నాహాలు
- మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారు
- పాలేరు నియోజకవర్గంలో త్వరలో భూదార్ పట్టాల పంపిణీ
- రెవెన్యూ అధికారుల సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 17:**

రాష్ట్రంలో భూ సమస్యలు, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతూ ప్రతి భూకమతానికి కచ్చితమైన హద్దులు నిర్ణయించి, భూ యాజమాన్య హక్కులపై స్పష్టత కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వేను మూడు దశల్లో పూర్తి చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇప్పటికే 285 రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేసి భూ యజమానుల నుంచి అభ్యంతరాల స్వీకరణకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు ఇప్పటికే ఉన్న 411 రోవర్లకు అదనంగా మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారయ్యాయని పేర్కొన్నారు. భూ సర్వేలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి సంతృప్తే ప్రాధాన్యంగా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా భూ సమస్యలు లేని తెలంగాణ నిర్మాణం కోసం ప్రభుత్వం సమగ్ర రీసర్వేకు శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ అధికారులతో భూ సర్వే పురోగతిపై నిర్వహించిన సుదీర్ఘ సమీక్షలో ఆయన మాట్లాడారు.

రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలకు గానూ తొలి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాలలో జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసి, నక్షాలు అందుబాటులో లేని గ్రామాలను కూడా కలుపుకొని మొత్తం 2,720 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 285 గ్రామాల్లో సర్వే పూర్తయిందని వెల్లడించారు. డీజీపీఎస్ ద్వారా సేకరించిన సర్వే సమాచా రాన్ని క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం చేసి భూ భారతి పోర్టల్‌లో నమోదు చేస్తామన్నారు. తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నంబర్లు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 2 కోట్ల 29 లక్షలకు పెరిగిందని వివరించారు. రాష్ట్రంలోని అన్ని సర్వే నంబర్లకు దశలవారీగా భూదార్ నంబర్లు కేటాయించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించిందని తెలిపారు.

### త్వరలో పాలేరులో భూదార్ పట్టాల పంపిణీ

రీసర్వే ద్వారా ప్రతి భూకమతానికి కచ్చితమైన సరిహద్దులు, ప్రత్యేక సర్వే పటాలు సిద్ధమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా భూ యాజమాన్య హక్కులపై స్పష్టత పెరగడంతో పాటు భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్ల సమయంలో ఎదురయ్యే సమస్యలను తగ్గించేందుకు వీలవుతుందన్నారు.

తన సొంత నియోజకవర్గమైన పాలేరులోని నేలకొండపల్లి మండలం కొంగర గ్రామపరిధిలో ఉన్న మొత్తం 665ఎకరాలలో వందశాతం రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని త్వరలో భూదార్ పట్టాల పంపిణీ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.

# 315 మండలాల్లో కరువు పరిస్థితులు..

## కేంద్రం తక్షణ సహాయం అందించాలి

- సూక్ష్మ సేద్యం, మధ్యంతర పంటల విత్తనాలకు ప్రత్యేక అదనపు బడ్జెట్ కేటాయించాలి
- మొక్కజొన్న, జొన్న సహా అన్ని ప్రధాన పంటలకు 100 శాతం కనీస మద్దతు ధర కల్పించాలి
- ధరల మద్దతు పథకం కింద 25 శాతం కొనుగోలు పరిమితిని తొలగించాలి
- 'ఖేత్ బచావో అభియాన్'పై కేంద్ర మంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి తుమ్మల



**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17:**

కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి అధ్యక్షతన శనివారం నిర్వహించిన 'ఖేత్ బచావో అభియాన్' వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో కూడా ఈ ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని 22 అక్టోబర్ నుండి 30 నవంబర్ వరకు నిర్వహిస్తామని, దీనికి గాను అఖిల భారత వ్యవసాయ సంస్థలు మరియు విశ్వ విద్యాలయాల సిబ్బంది సహకారంతో వీటిని గ్రామాలలో నిర్వహిస్తామని తెలిపారు.

వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం కారణంగా రాష్ట్రంలోని 315 మండలాల్లో కరువు తరహా పరిస్థితులు నెలకొంటున్నాయని మంత్రి తెలిపారు. పంటల పరిస్థితిని అంచనా వేయడం, అందుబాటులో ఉన్న నీటిని సంరక్షించడం, పంటలు కోతకు వచ్చే వరకు వాటిని కాపాడేందుకు అవసరమైన సాగునీరు, విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సూక్ష్మ సేద్యానికి, మధ్యంతర కాలంలో సాగు చేసే పంటలకు అవసరమైన విత్తనాల కోసం ప్రత్యేకంగా అదనపు బడ్జెట్ కేటాయించాలని మంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. వాతావరణ పరిస్థితుల వల్ల రైతులకు ఎదురయ్యే నష్టాలను తగ్గించేందుకు తగిన ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు.

ఎరువుల ధరలు, సబ్సిడీల అంశాన్ని ప్రస్తావిస్తూ యూరియాపై అధిక సబ్సిడీ కారణంగా ఇతర ఎరువులతో పోలిస్తే దాని ధర తక్కువగా ఉందని, దీనివల్ల యూరియా అధిక వినియోగం పెరిగి నేల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని మంత్రి తెలిపారు. రైతులు పంటల మార్పిడికి ముందుకు రావాలంటే పండించిన పంటలకు కనీస మద్దతు ధరపై కొనుగోలు భరోసా కల్పించడం అత్యంత ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. మొక్కజొన్న, జొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు సహా అన్ని ప్రధాన పంటలను కనీస మద్దతు ధరపై 100 శాతం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ధరల మద్దతు పథకం కింద ప్రస్తుతం అమలులో ఉన్న 25 శాతం కొనుగోలు పరిమితిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు. కరువు పరిస్థితుల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి, ఆర్థిక భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. VB-G RAM G పథకం కింద నిధుల కేటాయింపును పెంచడంతో పాటు వ్యవసాయానికి సంబంధించిన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా పొలాల్లో ఫామ్ పాండ్ల నిర్మాణం, నీటి సంరక్షణ, భూమి అభివృద్ధి పనులను ప్రోత్సహించాలని సూచించారు.

రైతులకు కేవలం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం మాత్రమే సరిపోదని, వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందించడంతో పాటు పండించిన పంటలకు మార్కెట్‌లో కొనుగోలు భరోసా కల్పించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# జాగ్రత్తగా వినండి.. బంగ్లాదేశ్ కాదు భారత్

- ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు వార్నింగ్
- పాలన మార్పు కోసం పిలుపునిస్తున్న వారిని ఉద్దేశించి ఎక్స్‌లో పోస్ట్
- భారత యువత దేశాన్ని నిర్మిస్తుందే తప్ప నాశనం చేయదన్న రిజిజు



**న్యూఢిల్లీ, వెలుతురు అక్టోబర్ 17:**

"రెజిమ్ ఛేంజ్(ప్రభుత్వ మార్పు)"కోసం పిలుపునిస్తున్న వారికి కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు ఘాటు సమాధానం ఇచ్చారు. ఎక్స్ వేదికగా.. "ప్రభుత్వ మార్పు కోసం పిలుపునిచ్చేవారు వచ్చేశారు. జాగ్రత్తగా వినండి..భారత్ బంగ్లాదేశ్ కాదు" అని పోస్ట్ చేశారు. భారతదేశ యువత దేశాన్ని నిర్మిస్తుందే తప్ప నాశనం చేయదని వ్యాఖ్యానించారు. నేహా బోరా, ప్రశాంత్ భూషణ్, కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ప్రభుత్వ మార్పుపై వ్యాఖ్యలు చేసిన తరుణంలో రిజిజు తీవ్రంగా స్పందించారు.

భారతదేశ యువత మూర్ఖులు కాదని, వారు దేశ నిర్మాణంలో భాగస్వాములు అవుతున్నారని, పతకాలు సాధించడం, స్కిల్స్ పెంపొందించుకోవడం, ఆవిష్కరణలు, స్టార్టప్స్, సాంకేతిక రంగాల్లో ముందుకు సాగడం ద్వారా యువత దేశానికి సేవ చేస్తోందని కేంద్రమంత్రి వ్యాఖ్యానించారు. అంతకుముందు, ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు నేహా బోరా మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌లో జరిగిన విద్యార్థుల ఉద్యమం తమకు స్ఫూర్తినిచ్చిందని అనడం వివాదంగా మారింది. సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషన్ కూడా "పాలన మార్పు" కోసం తాము పోరాడుతున్నామని చెప్పారు. కాంగ్రెస్ నేత పవన్ ఖేరా మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించి పాలన మార్చడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు.

# అభిజీత్ దీప్కేకు బెయిల్...

- పీస్ బాండ్పై సంతకం చేసిన తర్వాత విడుదల
- కొన్ని నిబంధనలతో కూడిన బెయిల్ మంజూరు

**న్యూఢిల్లీ, వెలుతురు అక్టోబర్ 17:**



కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు ఢిల్లీ కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీనితో పీస్ బాండ్‌పై సంతకం చేసిన తర్వాత అభిజీత్ దీప్కే ఢిల్లీలోని తన నివాసానికి చేరుకున్నారు. అభిజీత్ దీప్కే శుక్రవారం తిరంగా మార్చ్ కోసం కనాట్‌ప్లేస్కు బయలుదేరగా, పోలీసులు ఆయనను అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. దీనిపై సీజేపీ లీగల్ అఫైర్స్ హెడ్ రత్నా సింగ్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. పోలీసులు దీప్కే ప్రాథమిక హక్కులను, చట్ట ప్రక్రియను ఉల్లంఘించారని ఆరోపించారు. దీప్కేను తక్షణమే విడుదల చేయాలని స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టును ఆమె కోరారు. ఆ తర్వాత, శాంతియుతంగా నిరసనలో పాల్గొనాలని పౌరులను కోరడం నేరం ఎలా అవుతుంది? అని రత్నా సింగ్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. "అభిజీత్ దీప్కే అరెస్టు చట్టవిరుద్ధం. కాబట్టి స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టు (ఎస్ఈఎం) ఆయనను విడుదల చేయాలి. ఆయన ప్రజలను కేవలం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని మాత్రమే కోరారు. అది నేరం ఎలా అవుతుంది?" అని రత్నా సింగ్ ప్రశ్నించారు.

అభిజీత్ దీప్కేను ఆయన నివాసం వెలుపల నుంచి తీసుకెళ్లిన తీరుపై రత్నా సింగ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "అభిజీత్ దీప్కేను ఆయన నివాసం వెలుపలి నుంచి తీసుకెళ్లిన విధానం దారుణంగా ఉంది. అధికారులు కనీసం ఆయన ఎక్కడ ఉన్నారనే సమాచారాన్ని వెల్లడించలేదు. అలాగే దీప్కే తన న్యాయవాదిని కలుసుకునే అవకాశం కూడా ఇవ్వలేదు. ఇది చట్టప్రక్రియ, ప్రాథమిక హక్కులపై తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తోంది. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో ఇలాంటి అధికార దుర్వినియోగాన్ని ఎలా సమర్థించుకుంటారు? 'ప్రివెంటివ్ డిటెన్షన్' పేరుతో ఢిల్లీ పోలీసులు ఇలా చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడకూడదు" అని రత్నా సింగ్ అన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపే..
# వచ్చే ఎన్నికలకు నాంది!

- బీజేపీ, బీఆర్ఎస్‌ల రాజకీయ కుట్రలను ప్రజల్లో ఎండగట్టాలి
- కాంగ్రెస్ శ్రేణులు సమష్టిగా కష్టపడాలి.. ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయాలి : మంత్రి వాకిటి శ్రీహరి



**మహబూబ్ నగర్, వెలుతురు అక్టోబర్ 17 :** పాలమూరు--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... ఈ ఎన్నిక కాంగ్రెస్ పార్టీకి ఒక దిక్సూచి లాంటిదని, భవిష్యత్తు రాజకీయాలకు దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని...గెలుపు సులభంగా వస్తుందని భావించడం భ్రమేనని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రతి కార్యకర్త అప్రమత్తంగా పనిచేయాలని, మండలస్థాయి నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించడంతో పాటు, ప్రతి ఓటరును నేరుగా కలిసి పార్టీ విధానాలను వివరించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలు అందించిన సామ రామ్మోహన్ రెడ్డి యువకుడని, కష్టపడి పనిచేసే నాయకుడని మంత్రి కొనియాడారు. పట్టభద్రుల సమస్యలను అర్థం చేసుకుని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే సామ రామ్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ప్రతి గ్రామం, మండలం, పట్టణంలో కార్యకర్తలు సమన్వయంతో ప్రచారం నిర్వహించి విజయానికి బాటలు వేయాలని సూచించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను కలిసికట్టుగా రాజకీయంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించే విషయంలో బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేసిందని విమర్శించారు. పాలమూరు ప్రాంత అభివృద్ధి, రైతుల ప్రయోజనాల విషయంలో ఈ రెండు పార్టీలు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో ఎమ్మెల్సీలుగా గెలిచిన వారు పాలమూరు ప్రాంతానికి ఆశించిన స్థాయిలో సేవలు అందించలేకపోయారని విమర్శించారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం, నిరుద్యోగ యువతకు అవకాశాలు, ప్రాంతీయ అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చే నాయకత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ద్వారా రాబోయే ఎన్నికల్లోనూ పార్టీ మరింత బలోపేతం అవుతుందని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తల కష్టమే పార్టీకి అసలైన బలమని, ప్రతి ఓటును కీలకంగా భావించి క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. సమష్టి కృషి, పటిష్టమైన ఎన్నికల వ్యూహం, ప్రజలతో నిరంతర సంబంధాలే విజయానికి మార్గాలని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

# బతుకమ్మ.. సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీక

- తెలంగాణ ఆత్మకు ప్రతిరూపం పూల పండుగ
- సద్దుల బతుకమ్మ సందర్భంగా ప్రజలకు, ఆడబిడ్డలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభాకాంక్షలు



**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సామాజిక న్యాయం, సమానత్వం, మహిళల ఐక్యతకు ప్రతిరూపమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకించి ఆడబిడ్డలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, అది తెలంగాణ ఆత్మకు ప్రతిరూపమని పేర్కొన్నారు. వివిధ రకాల పూలు, రంగులు, సువాసనలు కలిసి అందమైన బతుకమ్మగా రూపుదిద్దుకున్నట్లే.. భిన్న వర్గాలు, విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలకు చెందిన ప్రజలను ఈ పండుగ ఒక్కతాటిపైకి తీసుకువస్తుందని వివరించారు. సమాజంలోని వైవిధ్యాన్ని గౌరవిస్తూ ఐకమత్యాన్ని చాటిచెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. ప్రకృతిని, పూలను ఆరాధించే విశిష్టమైన సంస్కృతికి తెలంగాణ నెలవని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రకృతితో మమేకమవుతూ మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మను పేర్చి, ఆటపాటలతో సంబురాలు జరుపుకోవడం తెలంగాణ సాంస్కృతిక వైభవానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఆడబిడ్డల సంక్షేమం, అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యమిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి గుర్తుచేశారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి, గౌరవప్రదమైన జీవనం సాగించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని, మహిళల ఆత్మగౌరవాన్ని, ప్రకృతిపై వారికున్న ఆరాధనా భావాన్ని ప్రతిబింబిస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. ఈ సద్దుల బతుకమ్మ ప్రతి ఇంటా ఆనందాల పూలవాన కురిపించాలని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు, సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనం తరతరాల పాటు కొనసాగాలని, బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, సామాజిక సామరస్యానికి మరింత బలాన్నివ్వాలని అభిలషించారు.

# ఆడబిడ్డలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు



**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17:** తెలంగాణ ఆడబిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని రాష్ట్ర శాసనసభ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. బతుకమ్మ పండుగ అంటేనే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని, ఇది మన ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే ప్రకృతి పండుగ అని అన్నారు. మన పెద్దలు మనకు అందించిన ఈ గొప్ప సంప్రదాయాన్ని, సంస్కృతిని, జీవన విధానాన్ని మనమందరం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ వేడుకలను ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ పూల పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, మన ఆడబిడ్డలు, రైతన్నలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం ఎటువంటి ప్రకృతి విపత్తులనైనా ఎదుర్కొనే శక్తిని అమ్మవారు ప్రజా ప్రభుత్వానికి ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని చెప్పారు.

## 40 ఏళ్లుగా సరస్వతీ మాత
# పూజా సంప్రదాయం

### సరస్వతీ మాతకు డా. ఎస్.ఎం. హుస్సేని ముజీబ్ ప్రత్యేక పూజలు



**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17 :** హైదరాబాద్‌లోని టీఎన్‌జీఓస్ యూనియన్ సెంట్రల్ సిటీ లైబ్రరీలో గత 40 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయంలో భాగంగా శ్రీ సరస్వతీ మాత పూజా కార్యక్రమాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లైబ్రరీ అధ్యక్షుడు కేసరి హనుమాన్, గ్రంథపాలకురాలు రాణి, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీఎన్‌జీఓస్ యూనియన్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం. హుస్సేని ముజీబ్ అన్న సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాలుగా నిరంతరంగా సరస్వతీ మాత పూజను నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్య, విజ్ఞానం, జ్ఞాన సముపార్జనకు ప్రతీక అయిన సరస్వతీ మాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో విజ్ఞానాన్ని పెంపొందించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని, ఉద్యోగులు ఐకమత్యంతో పనిచేస్తూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్. రాజ్‌కుమార్, చిక్కడపల్లి లైబ్రరీ కార్యదర్శి వరప్రసాద్, రామకృష్ణతో పాటు ఉద్యోగులు సాయి అవినాష్, రాకేష్, అబ్దుల్ అజీజ్, అబ్దుల్ రజాక్, శ్రీకాంత్, రమ్య శ్రీ, అనిత, రవికుమార్, నర్సింగరావు, ఎం. ధర్మేందర్, కె. మహేష్, అబ్దుల్ అథర్, విక్రమ్, సులక్షణ, మంజుల, నిహారిక, భాస్కర్, ఉమా మహేశ్వర్ రెడ్డి, స్వాతి తదితరులు పాల్గొన్నారు. సిటీ గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు మహేందర్, రమేష్, నరేందర్, వెంకటయ్య, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆందోల్‌ను కరవు ప్రాంతంగా ప్రకటించాలి

- సింగూర్ మరమ్మతులు పూర్తి చేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి
- మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ డిమాండ్



**చౌటకూర్, వెలుతురు అక్టోబర్ 17 :** రాష్ట్రంలో రైతుల సంక్షోభాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ విమర్శించారు. శనివారం సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి, నీరందక ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు. నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయని ముందస్తు హెచ్చరికలు ఉన్నప్పటికీ, నిండుగా ఉన్న సింగూర్ జలాలను ఖాళీ చేశారని ఆరోపించారు. ప్రాజెక్టు మరమ్మతుల పేరుతో నీటిని విడుదల చేసి ఏడాది గడిచినా పనులు పూర్తి చేయలేదని మండిపడ్డారు. దీంతో రైతులు సాగునీరు, తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కరవు పరిస్థితులపై బీఆర్ఎస్ సూచనలు చేస్తుంటే ప్రభుత్వం ఎదురుదాడికి దిగుతోందని విమర్శించారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై గతంలో విమర్శలు చేసిన పాలకులు, ఇప్పుడు కరవు పరిస్థితుల్లో అదే పథకం నుంచి నీటిని ఎత్తిపోయాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఆందోల్ నియోజకవర్గాన్ని వెంటనే కరవు ప్రాంతంగా ప్రకటించాలని, ఎండిపోయిన వరితో పాటు పత్తి, ఇతర పంటల నష్టాన్ని అంచనా వేసి రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగూర్ ప్రాజెక్టు మరమ్మతులను తక్షణమే పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వం రైతులను పట్టించుకోకపోయినా బీఆర్ఎస్ అండగా ఉంటుందని, కేసీఆర్ నాయకత్వంలో రైతులకు మంచి రోజులు వస్తాయని క్రాంతి కిరణ్ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శివకుమార్, మాజీ వైస్ ఎంపీపీ వీరేందర్, గ్రామ అధ్యక్షుడు ప్రభు లింగాగౌడ్ తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ పంచాయతీ మాసపత్రిక ఆవిష్కరణ



### మంత్రి సీతక్క చేతుల మీదుగా ఆవిష్కరణ

**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17:** తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ అభివృద్ధి, గ్రామీణ పాలనలో పారదర్శకత, ఉద్యోగుల సంక్షేమం లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ పంచాయతీ మాసపత్రికను రాష్ట్ర మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఆవిష్కరించారు. ఈ మాసపత్రిక ద్వారా ప్రతి నెలా పంచాయతీరాజ్ శాఖలో జరిగే కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు, గ్రామీణాభివృద్ధి పనులు, ఉద్యోగుల సమస్యలు, విజయాలు, భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అందించనున్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి అవసరమైన నూతన ఆలోచనలు, సూచనలకు కూడా ప్రాధాన్యం కల్పించనున్నారు. డిజిటల్ సేవలకై పంచాయతీ కార్యదర్శులకు టాబ్ లు కొరకు మనవి. ఈ సందర్భంగా అంబటి శ్రీనివాస్ విజ్ఞప్తి చేస్తూ, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ల్యాప్‌టాప్‌లు/ టాబ్ లు అందించాలని మంత్రి సీతక్క గారిని కోరారు. డిజిటల్ సేవల ద్వారా గ్రామస్థాయిలో ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ ట్రిబ్యునల్ మెంబర్ నాగులూరి కృష్ణ కుమార్, తెలంగాణ పంచాయతీరాజ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఒ తెలంగాణ పంచాయతీ మాసపత్రిక ఎడిటర్ అంబటి శ్రీనివాస్, టీజీఐఆర్ డి సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, డిప్యూటీ సీఈఓ వెంకన్న, డీఎల్పీఓ సతీష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేందర్, ఈటీసీ సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, అడ్వకేట్ శ్రీనివాస్ గౌడ్, రిపోర్టర్లు ఏ. తిరుపతి, గోపి, ఎంపీవోల సంఘం ప్రతినిధి రమేష్, ఎంపిడిఓ లు, ఎంపీఓ లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కమిషనరేట్‌లో బతుకమ్మ

- బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, సభ్యులు, సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి సీతక్క





**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17 :** హైదరాబాద్‌లోని మధురానగర్‌లో ఉన్న మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనరేట్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, కమిషన్ సభ్యులు, శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి మంత్రి సీతక్క బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కమిషనరేట్ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలు చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, బతుకమ్మ ఆడారు. మంత్రి సీతక్క కూడా వారితో కలిసి బతుకమ్మ ఆడుతూ వేడుకల్లో ఉత్సాహాన్ని నింపారు. అధికారులు, సిబ్బందితో ఆత్మీయంగా మమేకమై పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, మహిళల ఐక్యతకు, ప్రకృతితో మనకున్న అనుబంధానికి ప్రతీక. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం మహిళల మధ్య ఆత్మీయతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటి చెబుతుంది. కార్యాలయాల్లో ఇలాంటి పండుగలను నిర్వహించడం ద్వారా ఉద్యోగులు తమ సంప్రదాయాలను సంతోషంగా జరుపుకునే అవకాశం కలుగుతుంది. మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం పనిచేసే శాఖలో బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ప్రత్యేకతను సంతరించుకుంది. సంప్రదాయాల పరిరక్షణతో పాటు మహిళల గౌరవం, సాధికారత, బాలల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి.

# బంగారం వ్యాపారి కిడ్నాప్ కేసు ఛేదించిన పోలీసులు

- 9 మంది నిందితుల అరెస్టు
- నిందితులపై పాత కేసులు : డీసీపీ రక్షితా మూర్తి



**చిక్కడపల్లి, వెలుతురు, అక్టోబర్ 17 :** హైదరాబాద్ నగరంలోని చిక్కడపల్లిలో ఈనెల 5న జరిగిన బంగారం వ్యాపారి కిడ్నాప్ కేసును పోలీసులు ఛేదించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం, పాత కక్షలతోనే కిడ్నాప్నకు కుట్ర జరిగినట్లు గుర్తించారు. ఈ కేసులో 10మంది నిందితులను అరెస్టు చేశారు. ఈ మేరకు కేసు వివరాలను సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షితామూర్తి వెల్లడించారు.

**రూ.15 కోట్లు డిమాండ్ చేసిన నిందితులు**

సికింద్రాబాద్ జోన్ డీసీపీ కథనం ప్రకారం.. శ్రీనివాసరావు అనే వ్యక్తి బంగారం వ్యాపారం చేస్తున్నారు. ఆయన అక్టోబరు 5న రామంతాపూర్లోని తన షాపునకు వెళ్తున్న క్రమంలో గోల్నాక ఫ్లైఓవర్ సమీపంలో కొంతమంది వ్యక్తులు పోలీసులమని చెప్పి కిడ్నాప్ చేశారు. కళ్లకు గంతలు కట్టి గుర్తుతెలియని ప్రాంతంలో నిర్బంధించారు. దీనిపై అందిన ఫిర్యాదు మేరకు చిక్కడపల్లి పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ సంయుక్తంగా దర్యాప్తు చేపట్టారు. బాధితుడి కుటుంబాన్ని కిడ్నాపర్లు బెదిరించి రూ.15 కోట్లు డిమాండ్ చేసినట్లుగా పోలీసుల విచారణలో తేలింది. చివరకు రూ.1.30 కోట్లు తీసుకొని వదిలిపెట్టారు. తరువాత కిడ్నాపర్ల చెర నుంచి తానే బయటపడ్డానంటూ పోలీసులకు శ్రీనివాసరావు చెప్పారు. అనుమానం రావడంతో చిక్కడపల్లి పోలీసులు లోతుగా విచారణ చేపట్టారు. కిడ్నాపర్లకు డబ్బులు చెల్లించి శ్రీనివాసరావును కుటుంబ సభ్యులే విడిపించుకున్నట్లు విచారణలో తేలింది.

**10 మంది నిందితుల అరెస్టు**

దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు 10 మంది నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.07కోట్ల నగదుతో పాటు 97.09 గ్రాముల బంగారం, 3గ్రాముల వెండి కూడా స్వాధీనం చేసుకున్నామని డీసీపీ తెలిపారు. బొలెరో, ఎర్టిగా కియా సెల్టోస్ సహా ఐదు వాహనాలను సీజ్ చేశామని పేర్కొన్నారు. హేమానగర్--బోడుప్పల్ రియల్ ఎస్టేట్ వెంచర్ వివాదమే ఈ కిడ్నాప్‌కు కారణమని తెలిసిందని పేర్కొన్నారు. నిందితులు నకిలీ నంబర్ ప్లేట్లతో వాహనాలు మార్చుతూ పోలీసులకు చిక్కకుండా ప్రయత్నం చేశారన్నారు.

**నిందితులపై పాత కేసులు**

ఈ కేసులో ప్రధాన కుట్రదారుడిగా ఉన్న(ఏ1) శ్రీకాంత్‌పై పలు ఆరోపణలు ఉన్నాయని డీసీపీ రక్షిత కృష్ణమూర్తి తెలిపారు. అరెస్టైన నిందితులపై గతంలోనూ కిడ్నాప్, దోపిడీ, మోసం కేసులున్నట్లు చెప్పారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.

# ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

**డ్రిప్ ఇరిగేషన్ ఫర్టిగేషన్ నీటి పొదుపు నాణ్యమైన పంటల సాగుపై అవగాహన**



**మంచాల వెలుతురు అక్టోబర్ 17:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో డ్రిప్ ఇరిగేషన్ వినియోగిస్తు న్న రైతులకు విక్రయానంతర సేవలు ఆఫ్టర్ సెల్స్ సర్వీస్ అందించడంలో భాగంగా రంగారెడ్డి జి ల్లా మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామానికి చెందిన రైతు చిందం సైదులు వ్యవసాయ క్షేత్రం లో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈకార్యక్రమంలో భాగంగా డ్రిప్ ఇరిగేషన్ పరి కరాల నిర్వహణ వాటి పని తీరు నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే పద్ధతులపై రైతులకు సాం కేతిక సూచనలు అందించారు ప్రస్తుత వాతావరణ మార్పులు ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో అందుబాటులో ఉన్ననీటి వనరులను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ నాణ్యమైనపంట లు సాగు చేసేందుకు అనుసరించాల్సిన ఆధునిక పద్ధతులను వివరించారు డ్రిప్ ఇరిగేషన్ ని ర్వహణపై అవగాహన బిందు సేద్యం ద్వారా మొక్కల వేరు ప్రాంతానికి అవసర మైన నీటిని నే రుగా అందించినీటి వృథాను తగ్గించుకోవచ్చని వివరించారు డ్రిప్ వ్యవస్థలోని ఫిల్టర్లు పైపులు డ్రిప్పర్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం లీకేజీలను సరిచేయడం డ్రిప్పర్లు మూసు కుపో కుండా శుభ్రపరచడం వంటి నిర్వహణ చర్యలను రైతులకు వివరించారు పరికరాలను సక్రమం గా నిర్వహించడం ద్వారా వాటి పనితీరును మెరుగు పరచుకోవచ్చని సూచించారు ఫర్టిగేషన్ తో ఎరువుల సమర్థ వినియోగం డ్రిప్ వ్యవస్థ ద్వారా నీటిలో కరిగే ఎరువులను పంటలకు అం దించే ఫర్టిగేషన్ పద్ధతితో పంట పెరుగుదల దశలకు అనుగుణంగా అవసరమైన పోషకాలను సరైన సమయంలో అందించవచ్చని తెలిపారు సిఫార్సు చేసిన మోతాదుల్లో ఎరువులను విని యోగించడం ద్వారా వాటి వృథాను తగ్గించుకోవడంతోపాటు పంట నాణ్యత మరియు దిగుబ డిని మెరుగుపరచుకునే అవకాశం ఉంటుందని వివరించారు వాతావరణ మార్పుల నేపథ్యంలో నీటి యాజమాన్యం ఎల్‌నినో ప్రభావం వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు నీటిని పొదు పుగా వినియోగించుకోవాలని నేల తేమ మరియు పంట అవసరాలకు అనుగుణంగా నీటిపారు దల ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు వర్షపు నీటిని నిల్వచేసుకు నేపద్ధతులను అనుసరిస్తూ ఉద్యాన శాఖ అధికారుల సలహాల మేరకు ఆధునిక సాగు పద్ధతులను అవలం బించాలని తెలిపారు ఆఫ్టర్ సేల్స్ సర్వీస్ప్రాము ఖ్యత డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలను వినియోగిస్తు న్నరైతులకు విక్రయానంతర సేవలు అందించడం పరికరాల నిర్వహణపై సాంకేతిక అవ గాహ న కల్పించడం వాటి పనితీరును సక్రమంగా కొనసాగించేలా అవసరమైన సూచనలు అందించ డం ఈకార్యక్రమంలోని ప్రధాన అంశాలు రైతులు ఇటువంటి సేవలను సద్వినియోగం చేసుకుని ఆధునిక సాగు పద్ధతులను పాటించడం ద్వారా నీరు ఎరువులను సమర్థవంతంగా వినియోగిం చుకోవడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉంటుందని వివరించారు ఈ కా ర్యక్రమంలో ముఖ్య అతిథి జిల్లాఉద్యాన శాఖ అధికారి సురేష్ ఉద్యాన శాఖ అధికారి నవీన ఉద్యాన విస్తరణ అధికారి నగేష్ ఫినోలెక్స్ కంపెనీ ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

- **అర్హులైన వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు మంజూరు చేయిస్తాం**
- **ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు**

**మంచాలవెలుతురు అక్టోబర్ 17:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన సంక్షేమ పథకాల అమలు చేయడంలో బాగంగా మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి చిందం శ్రీశైలం ఇందిరమ్మకమిటీ సభ్యులు చెరుకు నరసింహగౌడ్ బుట్టి కృష్ణ ముదిరాజ్ కోరే బాబు ఆధ్వర్యంలో ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మా ట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదప్రజలను అన్నివిధాలుగా ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రజా పాలన కొనసాగిస్తుంది అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అనిఅన్నా రు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో. అర్హులైన పేద ప్రజలందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు మంజూరు చేయిస్తాం అని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్ర భుత్వం ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు పేదప్రజలకు అండగా ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్ జిల్లా నాయకుడు మార సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరమోని రమేష్ ముదిరాజ్ పంబాల శివకుమార్ కి షోర్ మైనార్టీ నాయకుడు మహమ్మద్ అష్రఫ్ జిలమోని శ్రీనివాస్ ముదిరాజ్ స్మార్ట్ రేషన్ కార్డ్ ల బ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, సానిటేషన్ కిట్ల పంపిణీ

- **శంకర్‌పల్లి మున్సిపాలిటీలో కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**శంకర్‌పల్లి, వెలుతురు అక్టోబర్ 17 :**
శంకర్ పల్లి పురపాలక సంఘం కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, సానిటేషన్ కిట్లను చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్‌తో కలిసి పంపిణీ చేశారు. పారిశు ద్ధ్య కార్మికులు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన రక్షణ పరికరాలను వినియోగించడం ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్ బొల్లారం వెంకటరెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కాసెట్టి చంద్రమోహన్, శంకర్‌పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మడపతి చంద్రమౌళి, కౌన్సిలర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, సభ్యులు, శంకర్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మంచాలలో శ్రీ హరి హర మహా క్షేత్రంలో కొలువుదీరిన శ్రీ దుర్గామాత

**మండపంలో దుర్గామాతకు ముక్కుపుడక సమర్పించి ప్రత్యేక పూజలు చేసిన మంచాల గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్**

**మంచాల వెలుతురు అక్టోబర్ 17:**
మంచాల మండలం మంచాల గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ హరిహర మహా క్షేత్రంలో ప్రతిష్టించిన దుర్గమాత మండపంలో మంచాల గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్ అమ్మవారికి ముక్కుపుడకను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స ర్పంచ్ మానస వినయ్ మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ మంచాల గ్రామంపై చల్ల గా ఉండాలని గ్రామప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాం క్షించారు అలాగే దసరా పండుగను గ్రామప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆనందంగా మరియు ప్రశాం త వాతావరణంలో జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో శ్రీ హరి హర మహా క్షేత్రం దుర్గా మాత కమిటీ సభ్యులు గ్రామస్తులు మహిళలు యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు

**వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలి..ట్రాఫిక్ సీఐ తిమ్మప్ప**

**కూకట్ పల్లి అక్టోబర్ 17 వెలుతురు:**
బతుకమ్మ పండుగ సందర్భంగా ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు నేడు సాయంత్రం 5 గంటల నుంచి వాహనాల రాకపోకలను మళ్లించనున్నట్లు కూకట్ పల్లి ట్రాఫిక్ సీఐ తిమ్మప్ప తెలిపారు. పండుగ వేడుకలకు వచ్చే ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఐడీఎల్ చెరువు మీదుగా వై-జంక్షన్ వైపు వెళ్లే వాహనాలను మూసాపేట్ మీదుగా మళ్లించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపులను గమనించి, పోలీసుల సూచనలను పాటించాలని కోరారు. బతుకమ్మ వేడుకల సమయంలో ట్రాఫిక్ రద్దీ కారణంగా ఇబ్బందులు తలెత్తకుండా వాహనదారులు ముందుగానే తమ ప్రయాణాలను ప్రణాళిక చేసుకోవాలని, అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులకు సహకరించి, పండుగ వేడుకలు ప్రశాంతంగా జరిగేలా తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**మంచాల వెలుతురు అక్టోబర్ 17:**
మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు ఎద్మనరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దాద్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కావేటి అశోక్ లక్ష్మి దంపతులు ఇబ్రహీంప ట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగాఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూఅండ గా ఉంటాను ఎలాంటి ఆపదవచ్చిన అర్ధరాత్రి ఫోన్ చేస్తే మీముందు ఉంటానునియోజకవర్గ ప్ర జల కోసమే సేవచేస్తాను అది నాబాధ్యత అని అన్నారు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షే మ పథకాలుప్రవేశ పెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు దాద్ పల్లి గ్రామ అభివృద్ధి కోసం ఎన్నినిధులు కావాలన్నా మంజూరు చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను అని కాంగ్రెస్ పార్టీ నాయకులకు భరోసా ఇచ్చారు అనంతరం పార్టీలో చేరిన కావేటి అశోక్ దంపతులుమాట్లా డుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గ్రామాల్లో సుడిగాలి ప ర్యటనలు చేస్తూ పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు చేస్తూ పనులు చేస్తున్నా డు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజాపాలన అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తు న్న ఒక డైనమిక్ నాయకుడు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అని అన్నారు ని యోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షత్తునై కాంగ్రెస్ పార్టీలో చేరాను అని అన్నారు నాప్రాణం ఉన్నంతవరకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి వెంటనే నాపయనం అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు నర్సింగ్ వెంకటరమణగౌడ్ పాలకుర్ల శేఖర్ గౌడ్ గ్రామశాఖ అధ్యక్షుడు నర్సింగ్ శేఖర్ గౌడ్ సీనియర్ నాయకులు జాటోత్ రాజు నా యక్ నేనావత్ రాజునాయక్ మామిడిపల్లి శ్రీనివాస్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు జాటోత్ హీరానాయక్ దాద్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారి ప్రతి నామంలోనూ ఓ సందేశం ఉంది: డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి అక్టోబర్ 17 వెలుతురు:**
దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కూకట్‌పల్లి గ్రామంలోని రామాలయం, కేపీహెచ్‌బీ 9వ ఫేజ్‌లో ఏర్పాటు చేసిన పలు దుర్గామాత మండపాలను పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, "అమ్మవారి ప్రతి నామంలోనూ ఒక జీవితం ఉంది.. ఒక సందేశం ఉంది.. మనిషి ఎలా జీవించాలో తెలిపే గొప్ప అర్థం ఉంది" అని అన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపుతున్నాయని పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజించడం నవరాత్రుల ప్రత్యేకత అని తెలిపారు. తెలంగాణలో దసరా పండుగను ప్రజలు ఎంతో వైభవంగా, ఉత్సాహంగా జరుపుకుంటారని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరికీ ముందస్తుగా విజయదశమి, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కావేటి నాగార్జున, రాజేష్ శంకర్ గౌడ్, అరవింద్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్, కొండల్ రెడ్డి, మల్లి యాదవ్, చైతన్య యాదవ్, అంజిరెడ్డి, పవన్, భార్గవ్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవజీవన్ నగర్‌లో ఘనంగా ఉచిత వైద్య శిబిరం

**ప్రజల ఆరోగ్యమే సమాజానికి నిజమైన సంపద: బండి రమేష్**




**కూకట్ పల్లి అక్టోబర్ 17 వెలుతురు:**
బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్‌లో పాస్టర్ క్రిస్టఫర్, సులోచన ఆధ్వర్యంలో "హెల్త్ ఈజ్ ఏ బ్లెస్సింగ్" (ఆరోగ్యమే నిజమైన వరం) అనే నినాదంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ సిరిసిల్ల రాజన్న, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే సమాజానికి నిజమైన సంపద అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రస్తుత బిజీ జీవితంలో అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించేందుకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం ద్వారా ఆర్థిక భారం తగ్గడంతోపాటు, అవసరమైన వారికి సకాలంలో వైద్య సహాయం అందుతుందని అన్నారు. ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో ఇలాంటి శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. సేవాభావంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన పాస్టర్ క్రిస్టఫర్, సులోచనను బండి రమేష్ అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, మధు మోహన్, జిల్లా శివ, జావిద్, రేణుక, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో తాత్కాలిక రోడ్డు నిర్మాణం చేపట్టిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

**మూసాపేట్ పరిసర ప్రాంత ప్రజల ట్రాఫిక్ కష్టాలకు ఉపశమనం కల్పించేలా ముందడుగు**



**కూకట్ పల్లి అక్టోబర్ 17 వెలుతురు:**
ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు తన సొంత నిధులతో తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఖైతలాపూర్ డివిజన్ పరిధిలోని మూసాపేట్ పరిసర ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆయన తీసుకున్న ఈ చొరవపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మూసాపేట్ పరిసర ప్రాంతంలో ఓ ప్రైవేట్ సంస్థ బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం చేపట్టిన సమయంలో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రోడ్డు నిర్మాణానికి కొంత స్థలాన్ని కేటాయించినట్లు స్థానికులు తెలిపారు. అయితే, నిర్మాణాలు పూర్తయిన తర్వాత రోడ్డు వేస్తామని గతంలో హామీ ఇచ్చినప్పటికీ, సంవత్సరాలు గడుస్తున్నా పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మరోవైపు మూసాపేట్ ప్రధాన రహదారిపై రోజురోజుకూ ట్రాఫిక్ రద్దీ పెరుగుతుండటంతో వాహనదారులు, స్థానిక నివాసితులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను సంప్రదించగా, నిధుల కొరత కారణంగా రోడ్డు నిర్మాణం చేపట్టలేకపోతున్నట్లు అధికారులు తెలిపారని స్థానికులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆంజనేయ నగర్, ప్రగతి నగర్, శ్రీహరి కాలనీ, పవర్ నగర్, శక్తి నగర్ ప్రాంతాల ప్రజలు తమ సమస్యను వడ్డేపల్లి రాజేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గడంతో పాటు ఆయా కాలనీల ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని వివరించారు. ప్రజల విజ్ఞప్తిపై స్పందించిన రాజేశ్వరరావు స్థానిక బీజేపీ నాయకులతో కలిసి సంబంధిత ప్రాంతాన్ని సందర్శించి రోడ్డు పరిస్థితిని పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా తన సొంత నిధులతో తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ప్రజలకు తక్షణ ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, అవసరమైన సమయంలో ప్రజలకు అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని రాజేశ్వరరావు చేపట్టిన ఈ కార్యక్రమం చాటిచెప్పింది. తాత్కాలిక రోడ్డు నిర్మాణంతో తమకు ట్రాఫిక్ ఇబ్బందుల నుంచి కొంత ఉపశమనం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. శాశ్వత రోడ్డు నిర్మాణం కూడా త్వరగా పూర్తిచేసి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఖైతలాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు ఐలయ్య, కొడిచెర్ల వినోద్, పండుగ రేణుక, ఈ. సాయి, శ్రీనివాస్ చారి, చక్రి, స్థానిక ప్రజలు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తా



**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) అక్టోబర్ 17:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సర్వముఖాభివృద్దే లక్ష్యం, మౌలిక వసతుల కల్పనే అభివృద్దే లక్ష్యంగా సీఎంసీ కొంపల్లి సర్కిల్ విధాత్రి విల్లాస్‌లో బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా విధాత్రి విల్లాస్ వాసులు మరియు సమీప కాలనీ వాసులు... లో ప్రెషర్ తో త్రాగునీటి సరఫరా అవుతున్నందునా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కొంపల్లి నుంచి విధాత్రి విల్లాస్ కి వచ్చే ప్రధాన రహదారిలో వీధి దీపాలు లేక కాలనీకి వచ్చే వారు చీకట్లలో తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని, చీకట్లో ప్రధాన రహదారిలో ఇష్టం వచ్చినట్లు చెత్త వేసి వెళు తున్నారని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... త్రాగునీటి సరఫరా లో నీటి ప్రెషర్ ను పెంచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి. అదేవిధంగా వీధి దీపాలను వెంటనే ఏర్పాటు చేసి ప్రజల అసౌకర్యాన్ని తొలగించాలి. రాత్రి వేళల్లో చెత్తను డంప్ చేయకుండా పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో విధాత్రి విల్లాస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కొంపల్లి మున్సిపల్ డీసీ లావణ్య, మాజీ చైర్మన్ సన్న కవితా శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, నాయకులు పూజారి లక్ష్మణ్ గౌడ్, క్రిష్ణ సాగర్, షన్ను భాయ్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



**రంగారెడ్డి జిల్లా వెలుతురు అక్టోబర్ 17:**
ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ. లు, ఎ. ఈ. ఆర్. ఓ. లు, ఎన్నికల విభాగం అధికారులతో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష సమావేశంని ర్వహించారు
ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ ఎ. ఈ. ఆర్. ఓ. లు తమ పరిధి లోని బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్ల తో సమన్వయం చేసుకుంటూ ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసే విధంగా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా కొనసాగేందుకు సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ ప్రామాణికంగా 18 సంవత్సరాలు నిండిన, అర్హత గల ప్రతి ఒక్క ఓటరు వివరాలు జాబితాలో తప్పనిసరిగా ఉండాలని, అనర్హుల వివరాలు ఖచ్చితంగా ఉండకూడదని తెలిపారు.
సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఇంచార్జి జిల్లా కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్వహించడం జరుగుతుందని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 పరిష్కారం, నోటీసుల జారీ ప్రక్రియను నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహించడం, ఓటర్ల నుండి సేకరించిన ధ్రువ పత్రాలను నిబంధనల మేరకు పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా జంగిలి నాగరాజు

**మునుగోడు, అక్టోబర్ 17 ( వెలుతురు):**
మునుగోడు మండలం గుండ్లోరిగూడెం గ్రామానికి చెందిన జంగిలి నాగరాజును జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జంగిలి నాగరాజు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి పేరు నిలబెట్టేలా విధులు నిర్వహిస్తానని, ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. వారి వెంట లైన్స్ క్లబ్ ఆఫ్ మునుగోడు అధ్యక్షుడు పాలకూరి నరసింహ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి,మిర్యాల వెంకటేశం తదితరులు ఉన్నారు.

## మెరుగైన చికిత్స కోసం ఎల్ఓసీ మంజూరు



**మునుగోడు,అక్టోబర్ 17 ( వెలుతురు ):**
మునుగోడు పట్టణానికి చెందిన కొమ్ము పద్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్యం అందించేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ. 2.50 లక్షల ఎల్ఓసీని మంజూరు చేయించారు. దీంతో పద్మ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్‌రెడ్డి, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



**మునుగోడు, అక్టోబర్ 17(వెలుతురు ):**
మండల కేంద్రంలోని కనకదుర్గ దేవి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో కొలువుదీరిన అమ్మవారికి సామాజిక సేవకుడు కంచర్ల సందీప్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అనంతరం ఆలయ కమిటీ, ఉత్సవ సమితి సభ్యులు కంచర్ల సందీప్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఉత్సవ సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## విజయ్ పాల డెయిరీ చైర్మన్‌గా సింగారం చంద్రయ్య ఏకగ్రీవ ఎన్నిక

**గుండాల, అక్టోబర్ 17 (వెలుతురు):**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగా గ్రామంలో శనివారం రోజున గ్రామ సర్పంచ్ గూడెపు కుమార్ ఆధ్వర్యంలో నూతన పాల సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో విజయ్ పాల డెయిరీ చైర్మన్‌గా సింగారం చంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సెక్రటరీగా కొండబోయిన శ్రీను, డైరెక్టర్లుగా గూడపు విజయ, అనంతుల సురేష్, శీల సోమరాజు, ఎం.డి. యాకూబ్, దుంపల గణేష్, సింగారం లలిత, యాదగిరి, లింగంపల్లి పద్మ, బోయిని రాజేశ్వరి, అనంతుల స్వప్న, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ రెడ్డి రాజుల మల్లేష్‌తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆడపడుచులందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు: కల్పన యాదవ్



**చౌటుప్పల్ వెలుతురు అక్టోబర్ 17:**
చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలోని ఆడపడుచులందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు భాజపా చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పండుగ ప్రతి ఇంటా సంతోషాలు నింపాలని, మహిళలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరారు.

## లయన్స్ డిస్ట్రిక్ట్ జోన్ చైర్‌పర్సన్ ఎక్సలెన్స్ అవార్డు

**చౌటుప్పల్ వెలుతురు అక్టోబర్ 17:**
లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 ఎక్సలెన్స్ అవార్డుల ప్రధానోత్సవం శనివారం నల్గొండలో నిర్వహించారు. లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ చైర్ పర్సన్ పోలోజు శ్రీనివాసాచారి ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. చౌటుప్పల్ కు చెందిన శ్రీనివాసాచారి







లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షుడిగా, జోన్ చైర్ పర్సన్ గా నిర్వహించిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డును లయన్స్ ఇంటర్నేషనల్ మాజీ డిస్టిక్ గవర్నర్ రేపాల మదన్ మోహన్ చేతుల మీదుగా అందజేశారు. జోన్ చైర్ పర్సన్ గా శ్రీనివాసచారి చేసిన సేవలను అభినందించారు.

## వెల్మజాలలో సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ

- బురుజుబావి లో గ్రామపంచాయతీ భవనం ప్రారంభం
- బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీక సర్వాయి పాపన్న గౌడ్: ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**గుండాల, అక్టోబర్ 17(వెలుతురు):**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బహుజనుల ఆత్మగౌరవం, పేద ప్రజల హక్కుల కోసం సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాలు, త్యాగాలు మరువలేనివని అన్నారు. ఆయన చరిత్రను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. గౌడ కులస్తుల





అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం బురుజుబావి గ్రామంలో గ్రామపంచాయతీ భవనాన్ని, గుండాల మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరసరపు యాదగిరి గౌడ్, మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమలా వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ సంజీవరెడ్డి, ఎంపీడీవో చండీరాణి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా, జిల్లా నాయకులు ఏలూరి రామ్ రెడ్డి, పొడిచెట్టి వెంకన్న, వివిధ గ్రామాల సర్పంచులు కురుమిళ్ళ కవిత శీను, వల్లాల రమేష్, తాండ్ర నారాయణస్వామి, పిఎసిఎస్ డైరెక్టర్లు. దూది గాని నాగరాజు. యాదగిరి. నారాయణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిందం ప్రకాష్, ప్రజా ప్రతినిధులు. వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు , గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ఇయు ఐక్య కూటమి విజయోత్సవ సంబరాలు

**యాదగిరిగుట్ట , అక్టోబర్ 17 వెలుతురు**
తెలంగాణ ఆర్టీసీలో ఈయు ఐక్య కూటమి ఘనవిజయం సాధించిన సందర్భంగా శనివారం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో పెద్ద ఎత్తున ఈ యు, టి ఎం యు, ఎన్ఎంయు ఐక్య కూటమి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈయూ డిపో సెక్రటరీ సోకం వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఈ యు ఐక్య కూటమి ఘన విజయం సాధించిందని అన్నారు. ఈ విజయానికి సహకరించిన ఆర్టీసీ కార్మికులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ కార్మికులు తమ కూటమిపై నమ్మకంతో ఓటు వేసి తమకు తిరుగులేని విజయాన్ని అందించినందుకు వారికి ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు. వారు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని అన్నారు . ఆర్టీసీ కార్మికుల ప్రయోజనాలే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం, అదేవిధంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కోసం పోరాడుతామని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ముందుకు సాగుతామని ప్రకటించారు. తమ ఈ యు ఐక్య కూటమికి ఘన విజయాన్ని అందించిన ఆర్టీసీ కార్మికులందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో ఇయు ఐక్య కూటమి ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో నుంచి ప్రారంభమైన విజయోత్సవ ర్యాలీ యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రధాన రహదారి, శివాజీ రోడ్, వైకుంఠ ద్వారం , శ్రీరామ్ నగర్, గుండ్లపల్లి వరకు కొనసాగింది . ఆర్టీసీ డిపో వరకు




విజయోత్సవ ర్యాలీని నిర్వహించి బాణాసంచా పేలుళ్లు, డప్పు చప్పులతో కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా తమ విజయానికి సహకరించిన ఐక్య కూటమి నేతలందరినీ ఘనంగా శాలువాలు పూలమాలలతో సత్కరించారు . అనంతరం కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్ల మధ్య ఆర్టీసీ కార్మికులు విజయోత్సవ ఆనందంతో చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈ యు యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో సెక్రటరీ సోకం వెంకటేష్ , ఐక్య కూటమి నేతలు నల్ల మాస జగదీష్‌గౌడ్, మిట్ట రమేష్‌గౌడ్, మంగమ్మ, సోమేశ్, ప్రవీణ్ కుమార్, బిఆర్ మోహన్ , సురాంబా , సంతోషి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా తమ విజయానికి సహకరించిన నేతలు ఇమ్రాన్, బోలగాని సత్యనారాయణ , కళ్లెం కృష్ణ, చెక్క వెంకటేష్ , పేరబోయిన మహేందర్ తదితరులను ఘనంగా పూల మాలలు శాలువాలతో సత్కరించారు.

## అంగడిపేటలో వైభవంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి కుంకుమార్చన..

**ఘనంగా అన్నప్రసాద వితరణ!**

**చండూరు వెలుతురు అక్టోబర్ 17:**
చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమం కనుల పండువగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక మహిళలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని, అమ్మవారికి కుంకుమార్చనలు సమర్పించి భక్తిశ్రద్ధలతో సేవించారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులందరికీ మహా అన్నప్రసాద వితరణను ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా కనకదుర్గ అసోసియేషన్ శరన్నవరాత్రి ఉత్సవ కార్యనిర్వాహకులు అనంత చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. గత 8 సంవత్సరాలుగా అంగడిపేటలో అమ్మవారు కొలువై ఉండి భక్తుల కోర్కెలు తీరుస్తున్నారని తెలిపారు. ప్రతి ఏటా శరన్నవరాత్రి ఉత్సవాలను ఎంతో కమనీయంగా, ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసే మహిళలకు మరియు భక్తులకు ఎటువంటి అసౌకర్యం, ఇబ్బంది కలగకుండా యూత్ కమిటీ సభ్యులందరూ దగ్గరుండి అన్ని





ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పండుగల స్ఫూర్తి పర్యావరణ హితానికి నాంది కావాలి

- మంజుల పత్తిపాటి



**ఆలేరు వెలుతురు అక్టోబర్ 17:**
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంజుల పత్తిపాటి మాట్లాడుతూ.. ప్రకృతిని ఆరాధిస్తూ, సంప్రదాయాలను గౌర విస్తూ జరుపుకునే బతుకమ్మ, దసరా పండుగలు మనకు ప్రకృతితో ఉన్న విడదీయలేని అనుబంధాన్ని చాటిచెబుతాయని అన్నారు. బతుకమ్మలో పూలను పూజించడం, జమ్మి చెట్టును ఆరాధించడం మన సంస్కృతిలో ప్రకృతికి ఉన్న విశిష్ట స్థానాన్ని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించే అలవాట్లపై కూడా విజయం సాధించాలని పిలుపునిచ్చారు. పండుగల స్ఫూర్తితో ప్రకృతిని కాపాడుకుంటూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఆమె సూచించారు.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీలో ఇద్దరు బీసీలకు అవకాశం కల్పించాలి

**మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**



**మిర్యాలగూడ వెలుతురు అక్టోబర్ 17:**
తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా దామాషా ప్రకారం వారికి రాజకీయ వాటా కల్పించాల్సిన అవసరం ఉందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. వచ్చే నెలలో భర్తీ అయ్యే గవర్నర్ కోటా నామినేటెడ్ ఎమ్మెల్సీలో ఇద్దరు బీసీలకు అవకాశం కల్పించాలని మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గాలకు చెందిన అర్హత అనుభవం ప్రజాసేవ అధికారం ఉన్నా లేకున్నా పార్టీ కోసం పని చేసినటువంటి బీసీ నాయకులకు పదవులు కేటాయించాలని దీని ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. పదవులన్నీ కేవలం ఒకే సామాజిక వర్గానికి కేటాయించడం సరికాదన్నారు నామినేటెడ్ పదవుల్లో కూడా బీసీలకు 50 శాతం అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు గజ మహేష్ బంటు సైదులు రాంబాబు యాదవ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## చక్కటి వాతావరణం అందించాలనేది మొక్కలతోనే సాధ్యం



**చౌటుప్పల్ వెలుతురు అక్టోబర్ 17:**
చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 14వ వార్డులో గౌడ సంఘం వద్ద చెత్తబుట్టలను పంపిణీ చేసి, ఇంటికొక మొక్కను పంపిణీ చేసిన 14వ వార్డ్ కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్‌గౌడ్... అనంతరం కౌన్సిలర్ ఉడుగు జ్యోతి మాట్లాడుతూ చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దని ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని దానికోసమే మున్సిపాలిటీ తరఫున రెండు చెత్తబుట్టలను పంపిణీ చేస్తున్నాము... ఒక బుట్టలో తడి చెత్త మరో బుట్టలో పొడిచేత్తవేసి మున్సిపాలిటీ వాహనానికి ఇవ్వాలని కోరారు.... దానితోపాటు భవిష్యత్తు తరాలకు చక్కటి వాతావరణం అందించాలంటే కేవలం చెట్లతోనే సాధ్యమని ప్రతి ఇంటికి ఒక మొక్కను అందిస్తున్నామని వాటిని సంరక్షణ చేయాలని తెలిపారు... ఈ కార్యక్రమంలో సీతారామచంద్రస్వామి దేవాలయ డైరెక్టర్ వర్కాల రవి గౌడ్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, దొడ్డి గణేష్,నందగిరి సాయి గౌడ్,మండలోజు మనోజ్ చారి ,వన సంరక్షణ అధికారి వేణు, శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ , వార్డు అధికారి కిరణ్, బిల్లు కలెక్టర్ వెంకటేష్ జవాన్ నరసింహ కాలనీవాసులు పాల్గొన్నారు



## ఖేడ్ లో అక్రమ వెంచర్లు ఫార్మ్ ల్యాండ్



**వెలుతురు నారాయణఖేడ్ అక్టోబర్ 17 :** సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ అక్రమ వెంచర్, ఫార్మ్ ల్యాండ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అలిగే జీవన్ నిరాహారదీక్షకు సిద్ధమయ్యారు. ఈ నెల 22న అంబేద్కర్ చౌక్ వద్ద నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. శనివారం అంబేద్కర్ భవనం వద్ద విలేకరులతో మాట్లాడుతూ..ఫార్మ్ ల్యాండ్ వ్యవహారంలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే సంబంధిత యాజమాన్యంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరాహారదీక్ష ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయనున్నట్లు తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి

- జీతాలు తగ్గించడం సరైన పద్ధతి కాదు
- జీవో నంబర్ 1181 రద్దు చేయాలి



**వెలుతురు నారాయణఖేడ్ అక్టోబర్ 17 :** సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మున్సిపల్ కార్మికుల వేతనాలను పెంచాలని, ఇప్పటికే అందుతున్న జీతాలను తగ్గించడం సరైన పద్ధతి కాదని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల వేతనాలకు సంబంధించిన జీవో నంబర్ 1181ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కోరారు. మున్సిపల్ కార్మికులు పట్టణాల పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్నారని, అలాంటి కార్మికుల జీతాలను తగ్గించడం వల్ల వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని చిరంజీవి పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి, వారి వేతనాలను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల వేతనాలను పెంచి, జీవో నంబర్ 1181ను రద్దు చేయకపోతే కార్మికుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చిరంజీవి హెచ్చరించారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు లక్ష్మణ్, సోయల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# 450 మంది కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ

### సొంత కుటుంబసభ్యుల్లా ఆదరించిన
### మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్

**వెలుతురు అమీన్‌పూర్, అక్టోబర్ 17:** నిత్యం ప్రజారోగ్యం, తాగునీటి సరఫరా కోసం శ్రమిస్తున్న శ్రామికుల ఇళ్లలో పండుగ వెలుగులు నింపాలన్న సంకల్పంతో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ దసరా పండుగను పురస్కరించుకుని ఆదర్శనీయ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. అమీన్‌పూర్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ (వాటర్ బోర్డు) కార్మికులు సుమారు 450 మందికి తన నివాసంలో కుటుంబ సమేతంగా నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. మహిళా కార్మికులకు చీరలు, పురుషులకు షర్టులు అందజేసి ఆత్మీయంగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. ఎండనక, వాననక నిత్యం రహదారులను శుభ్రపరుస్తూ, తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా శ్రమిస్తున్న కార్మికుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. తెలంగాణలో పెద్ద పండుగైన విజయదశమిని వారు కూడా తమ కుటుంబాలతో కలిసి ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలనే ఉద్దేశంతోనే వారిని సొంత కుటుంబ సభ్యులుగా భావించి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్మికుల మోములో చిరునవ్వు చూడటమే తమ కుటుంబానికి



నిజమైన పండుగ సంతోషాన్ని ఇచ్చిందన్నారు.
అనంతరం కార్మికులు మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల సేవలో ఉండే తమ శ్రమను గుర్తించి, పండుగ వేళ పెద్ద దిక్కుగా నిలిచి గౌరవించినందుకు నందారం నరసింహ గౌడ్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్మికుల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తున్న నరసింహ గౌడ్ కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, భవిష్యత్తులో వారు మరింత ఉన్నత పదవులు అధిష్టించి ప్రజాసేవలో ముందంజలో ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎన్ జి యువసేన సభ్యులు ఇంద్రేశం ప్రకాష్, ముదిరాజ్, ఇంద్రేశం జ్ఞానేశ్వర్



ముదిరాజ్, నందారం శ్రీనివాస్ గౌడ్, దాసు యాదవ్, శేఖర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, మల్లేష్, భాస్కర్ రెడ్డి, స్థానిక ప్రముఖులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలి

### బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం డి. ముజీబ్

**కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 17:** కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో శనివారం రోజున బిజెపి మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ఆధ్వర్యంలో ప్రముఖ పాత్రికేయుడు, అమర వీరుడు షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ షోయబ్ ఉల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలాన్నే ఆయుధంగా చేసుకుని





అక్షర పోరాటం చేసిన ధైర్యశాలి, మహనీయుడు షోయబ్ ఉల్లా ఖాన్ అని కొనియాడారు. ప్రజల స్వేచ్ఛ, హక్కుల కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన ఆయన పోరాట పటిమ నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీరుడు , నిర్భయ జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, మైనార్టీ మోర్చా ప్రతినిధులు,సమీయుల్లా అహ్మద్, మొహమ్మద్ సైద్, అబూబకర్, ఫయాజ్ చిస్తి, సర్దార్, మహమ్మద్ ఆతీఫ్, అమీర్, రౌఫ్ తదితరులు కార్యకర్తలు పాల్గొని అమరవీరుడు షోయబ్ ఉల్లా ఖాన్ సేవలను గుర్తుచేసుకున్నారు.

## ఉచిత ఆధార్ బస్సుతో చిరు వ్యాపారులకు ఆధారమేది !

- ఉచిత బస్సు వల్ల పండగ పూట గిరాకి లేక వెలవెల బోతున్న బట్టల, లేడీస్ ఎంపోరియం దుకాణాలు
- వేల పెట్టుబడి పెట్టి గిరాకీ లేక నష్టపోతామన్న వ్యాపారులు.

**కొడిపల్లి వెలుతురు అక్టోబర్ 17:** మండల కేంద్రంలోని చిన్న చిన్న వ్యాపారస్తులు మాట్లాడుతూ ఆడవాళ్ళకి ఉచిత బస్సు ప్రయాణం వల్ల బట్టల మరియు గాజుల షాపింగ్ కొరకు అందరూ కూడా హైదరాబాద్ బాట పట్టారని, ఒక్కరి షాపింగ్ కైనా అందరూ కలిసి గుంపుగా హైదరాబాద్






వెళ్తున్నారని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం లేనప్పుడు ఊరిలలో కానీ మండల పరిధిలో కానీ ఉన్నటువంటి చిన్న చిన్న బట్టల షాపులలో కానీ, గాజుల షాపులలోకానీ గిరాకీ చాలా బాగుండేది అని ఇప్పుడు మాత్రం గిరాకీలు లేక షాపులన్నీ కూడా వెలవెలబోతున్నాయని అన్నారు. పండగ సీజన్లో వేల రూపాయల పెట్టుబడులు పెట్టి ఇప్పుడు ఆ పెట్టుబడి కూడా రాక నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం ఆడవాళ్ళకి ఉచిత బస్సు ప్రయాణం పెట్టి వారికి మేలు చేస్తే చిరు వ్యాపారులకు మాత్రం నష్టం కలిగించి ఉపాధిని కోల్పోతున్నామని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం చొరవ తీసుకొని చిరు వ్యాపారులకు మేలు చేయాలని కోరారు.

## రైతుల కోసం 23న తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయండి

- కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాటానికి సిద్ధం కండి
- బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 17:** రైతుల సమస్య పరిష్కారం కోసం 23న కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన మహాధర్నా'ను విజయవంతం చేయాలని ,శంకరపట్నం మండలం నుంచి అధిక సంఖ్యలో రైతులు, కార్యకర్తలు పాల్గొనేలా ప్రతి గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు
బీజేపీ శంకరపట్నం మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ అధ్యక్షతన శనివారం రోజున మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో రైతాంగ పరిస్థితి దయనీయంగా మారిందని, ఆరుగాలం కష్టించి పండించిన పంటను కాపాడుకోవడానికి నేడు అష్ట కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి అప్రకటిత కరెంటు కోతలు, సాగునీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి తలెత్తిందని ,నేడు రైతు కన్నీరు పెడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని





ఘాటుగా విమర్శించారు. ప్రధానంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలనే చిత్తశుద్ధి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేకుండా పోయిందన్నారు.
రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇప్పటికీ అమలు కాకపోవడం, సాగునీటిని సకాలంలో విడుదల చేయకపోవడంతో రైతులు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని , రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తూ మొద్దు నిద్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేల్కొల్పేలా 23న భారీ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, ఇచ్చిన హామీలపై నిలదీసేందుకు బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త నిరసనలు, ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టేందుకు కార్యాచరణ జరుగుతుందని, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.
ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి, ఆదిరెడ్డి , సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ దొంగల రాములు, వంకాయగూడెం సర్పంచ్ మల్లేష్, గద్దపాక ఉపసర్పంచ్ జంగా జైపాల్, మండల పదాధికారులు, కార్యవర్గ సభ్యులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, శక్తికేంద్ర ఇన్‌చార్జిలు, బూత్ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

- పూల పండుగలో మహిళల సందడి
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 17:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జహీరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఏర్పాటు చేసి మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్, వైస్ చైర్‌పర్సన్ కొట్టకాపు శిరీష, మున్సిపల్ కమిషనర్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. మహిళా సంఘాల సభ్యులు, రిసోర్స్ పర్సన్లు (ఆర్పీలు), ఓబీలు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల మధ్య మహిళలు సంప్రదాయ దుస్తుల్లో వేడుకల్లో పాల్గొని



సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసికట్టుగా జరుపుకోవడం విశేషంగా నిలిచింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, సిబ్బంది సమష్టిగా పాల్గొనడంతో బతుకమ్మ సంబరాలు ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించడంలో ఇటువంటి వేడుకలు కీలకమని నిర్వాహకులు పేర్కొన్నారు.



## తహసీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

- సంప్రదాయ దుస్తుల్లో మహిళల ఆటపాటలు
- ఉత్సాహంగా పాల్గొన్న అధికారులు

**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 17:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ) కార్యాలయంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్ర దాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని అధికారులు, మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఏర్పాటు చేసి, మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. పురుష అధికారులు సైతం కోలాటంలో పాల్గొని వేడుకలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఆర్డీఓ దేవ్‌జా నాయక్, ఎంఆర్ఓ దశరథ్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నవరాత్రి పూజల్లో పాల్గొన్న పీపీ దంపతులు

- ఎక్కెల్లి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వేడుకలు
- శాలువాతో సుభాష్ రాథోడ్ దంపతులకు సత్కారం

**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 17:** దేవీ నవరాత్రులు శక్తి స్వరూపిణి అయిన జగన్మాతను తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఆరాధించే పవిత్ర పండుగ అని స్థానిక కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుభాష్ రాథోడ్ అన్నారు. పట్టణంలోని భవానీ మందిర్ రోడ్డు పక్కన ఉన్న డీసీఎంఎస్ కాంప్లెక్స్ ఆవరణలో ఎక్కెల్లి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయన తన సతీమణితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ రాథోడ్ మాట్లాడుతూ ఆశ్వయుజ మాసం శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు నిర్వహించే దేవీ నవరాత్రులకు ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టత ఉందన్నారు. అమ్మవారి దివ్య ఆశీస్సులతో లోకకల్యాణం జరగాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని



ఆకాంక్షించారు. వ్యాపారులు మంచి వ్యాపారం చేసి లాభాలు ఆర్జించాలని, ప్రజలందరూ కులమతాలకు అ- తీతంగా ఐకమత్యంతో జీవించాలని కోరుకున్నారు. రాబోయే రోజుల్లో జహీరాబాద్ ప్రాంతానికి అన్ని విధాలా శుభం కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం నిర్వాహకులు సుభాష్ రాథోడ్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశిరేఖ, అభ్యంత్ రాథోడ్, శేఖాపూర్ తండా సర్పంచ్ కేతావత్ మోహన్ రాథోడ్, సర్పంచ్ ప్రతినిధి భీమ్‌రావు రాథోడ్, ఉత్సవ సమితి నిర్వాహకులు పూల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్‌తో పేద రోగులకు భరోసా

- 14 మంది లబ్ధిదారులకు రూ.4.93 లక్షల చెక్కుల పంపిణీ
- ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 17:** అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు అన్నారు. నియోజకవర్గం లోని 14 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ. 4,93,500 విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోహీర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సహాయ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
- సీనియర్ సివిల్ జడ్జి జి. కవితాదేవి

**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 17:** మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో రాణించాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవితాదేవి సూచించారు. స్థానికంగా డీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన చట్టాలపై అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంప్రదాయ పంటలకు ప్రాధాన్యతనిస్తూ వాటిని సరైన పద్ధతిలో వినియోగించుకోవడం ద్వారా మహిళలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని, తమ కుటుంబాల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వృద్ధుల సంరక్షణ చట్టం, బాల్యవివాహాల నిర్మూలన చట్టం, బాల కార్మిక వ్యవస్థ నిరోధక చట్టాలపై వివరించారు. మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయాన్ని సంప్రదించాలని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని జడ్జి తెలిపారు. కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, డీడీఎస్ ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి కూడలిలో హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు

**మునుగోడు,అక్టోబర్ 17 (వెలుతురు )** :రాత్రివేళల్లో ప్రమాదాలకు నిలయంగా మారిన మునుగోడు 3వ వార్డు నార్కట్‌పల్లి--చిట్యాల రహదారి బ్రిడ్జి కూడలిలో హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేశారు. స్థానికుల విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ. 1.75 లక్షలు మంజూరు చేశారు. ఆరు లైట్లతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను గ్రామ సర్పంచి పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,3వ వార్డు సభ్యురాలు పందుల ప్రియాంక లింగస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి,గ్రామ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి,



కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఆరేళ్ల సైదులు,వార్డు సభ్యులు యాసరాని దినేష్,పందుల వేణుమాధవ్ గంగాధర్,స్థానిక నాయకులు పందుల రాజేష్,సద్దుల శ్రీశైలం, భీమనపల్లి కిరణ్, బండారు మల్లేష్, ఉప్పునూతల సత్యనారాయణ, ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు, జంగిలి నాగరాజు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా వైద్య దోపిడీ!

- కార్పొరేట్ హంగులు.. అడ్డగోలు బిల్లులు!
- నకిలీ వైద్యుల దందా.. అనుమతుల్లేని దవాఖానలు!
- మామూళ్ల మత్తులో డీఎంహెచ్‌వో ఆఫీసులు.. నిమ్మకు నీరెత్తిన ప్రభుత్వం!
- క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టానికి తూట్లు.. తనిఖీలన్నీ నామమాత్రమే!
- ప్రాణం నిలవాలంటే ఆస్తులు అమ్ముకోవాల్సిందే రోగుల రక్తమాంసాలతో వ్యాపారం!



**వెలుతురు, హైదరాబాద్ అక్టోబర్ 17:**
రోగి ప్రాణాన్ని నిలబెట్టాల్సిన దవాఖానలు పక్కా వాణిజ్య అడ్డాలుగా మారిపోతున్నాయి. అనారోగ్యం బారినపడి ఆసుపత్రి గడప తొక్కిన సామాన్యుడిని కార్పొరేట్ సంస్థలు నిలువునా పిండేస్తున్నాయి. తెలంగాణవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వైద్యం పేరుతో సాగుతున్న నిలువుదోపిడీ పరాకాష్టకు చేరింది. అద్దాల మేడలు, ఖరీదైన హంగులు, సూపర్ స్పెషాలిటీ బోర్డులతో రోగులను ఆకర్షించి అడ్మిషన్ల దగ్గర్నుంచి డిశ్చార్జి అయ్యేదాకా లక్షల్లో బిల్లులు గుంజుతున్నారు. మరోవైపు క్షేత్రస్థాయిలో నకిలీ డాక్టర్ల దందా, అర్హతల్లేని సిబ్బందితో చికిత్సలు, కనీస అనుమతులు లేని నర్సింగ్‌హోమ్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. వీటన్నింటినీ నియంత్రించి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన జిల్లా వైద్యారోగ్య శాఖ (డీఎంహెచ్‌వో) యంత్రాంగం మామూళ్ల మత్తులో జోగుతోందన్న విమర్శలు తీవ్రస్థాయిలో వెల్లువెత్తుతున్నాయి.

### నకిలీల రాజ్యం.. ప్రాణాలతో చెలగాటం!

రాజధాని నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో అర్హతలేని వ్యక్తులు క్లినిక్‌లు, ప్రైవేటు ఆసుపత్రులు తెరిచి ఏకంగా ఎంబీబీఎస్, ఎండీ డాక్టర్ల పేరిట బోర్డులు పెట్టేస్తున్నారు. ఇటీవల తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (ం+వీజ) జరిపిన తనిఖీల్లో పదుల సంఖ్యలో నకిలీ వైద్యులు పట్టుబడటం, అనుమతుల్లేని ల్యాబ్‌లలో డిజిటల్ సంతకాలతో రిపోర్టులు ఇస్తున్న దందాలు బట్టబయలయ్యాయి. బోర్డులపై ప్రముఖ స్పెషలిస్టుల పేర్లు వేసి, తీరా లోపల ఆర్‌ఎంపీలు, నర్సులతోనే క్లిష్టమైన చికిత్సలు చేయిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. డయాగ్నోస్టిక్ కేంద్రాల్లో కమీషన్ల కోసం అనవసరమైన పరీక్షలు రాయిస్తూ నిలువునా దోచుకుంటున్నారు.

### బిల్లు బోర్డులు మాయం.. ప్రకటించిన దానికంటే 40% అదనం!

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం ప్రతి ప్రైవేటు ఆసుపత్రి ప్రభుత్వం వద్ద నమోదు చేసుకున్న చికిత్స ఛార్జీల పట్టికను బిల్లింగ్ కౌంటర్ల వద్ద బహిరంగంగా ప్రదర్శించాలి. కానీ గ్రేటర్‌లోని మెజారిటీ కార్పొరేట్ దవాఖానల్లో రేట్ కార్డు బోర్డులే కనిపించవు. అనుమతి సమయంలో ప్రభుత్వానికి చూపించిన రేట్ల కంటే వాస్తవ బిల్లుల్లో 30 నుంచి 40 శాతం అధికంగా వసూలు చేస్తున్నట్లు తనిఖీల్లో తేలింది. బెడ్ ఛార్జీలు, నర్సింగ్ ఛార్జీలు, పీపీఈ కిట్లు, శానిటైజేషన్, అత్యవసర కేర్ పేరుతో కల్పిత పద్దులు సృష్టించి లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారు. ఇన్సూరెన్స్ కార్డు ఉందని తెలిస్తే చాలు.. లేని రోగాలను ఉన్నట్లు సృష్టించి పాలసీ మొత్తాన్ని ఊడ్చేసే వరకు డిశ్చార్జి చేయని పరిస్థితులు నెలకొన్నాయి.

### అగ్గిపెట్టెల్లాంటి గదుల్లో బడులు, దవాఖానలు.. ఫైర్ సేఫ్టీ గాలికి!

నిబంధనల ప్రకారం ఐసీయూ, ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్, బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ, అగ్నిమాపక భద్రత (చీూజ), పార్కింగ్ సదుపాయాలు ఉండాలి. కానీ నగరంలో వాణిజ్య సముదాయాలు, ఇరుకైన అపార్ట్‌మెంట్లలో నాలుగు గదులు అద్దెకు తీసుకుని బహుళ అంతస్తుల నర్సింగ్‌హోమ్‌లుగా నడిపిస్తున్నారు. వందలాది ఆసుపత్రులకు కనీస ఫైర్ సేఫ్టీ క్లియరెన్స్ లేకున్నా దర్జాగా కొనసాగుతున్నాయి. ఏదైనా అగ్నిప్రమాదం జరిగి విషాదం చోటుచేసుకున్నప్పుడు మాత్రమే హడావుడి చేసి నోటీసులు ఇవ్వడం, ఆ తర్వాత పేరు మార్చుకుని మళ్లీ అవే ఆసుపత్రులు తెరుచుకోవడం పరిపాటిగా మారింది.

### డీఎంహెచ్‌వో ఆఫీసుల దందా.. చర్యలన్నీ బూటకమే!

అక్రమ ఆసుపత్రులు, అధిక వసూళ్ల దందా వెనుక జిల్లా వైద్యాధికారుల (ఐవీూా) నిర్లక్ష్యం, అవినీతి ప్రధాన కారణమన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. వేలాది నర్సింగ్‌హోమ్‌లు, డయాగ్నోస్టిక్ సెంటర్లు నిబంధనలు ఉల్లంఘిస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఫిర్యాదులు వెల్లువెత్తినప్పుడు మొక్కుబడిగా నోటీసులు ఇచ్చి, తెరవెనుక నెలవారీ మామూళ్లు మాట్లాడుకుని కేసులను తొక్కిపెడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. నోటీసులు అందుకున్న వందలాది సంస్థలు నిబంధనలు సరిదిద్దుకోకపోయినా ఎలాంటి కఠిన చర్యలు, లైసెన్సుల రద్దులు ఉండటం లేదు.

### ప్రభుత్వ నిఘా కొరవడి.. అప్పులపాలవుతున్న రోగులు!

ప్రభుత్వ పెద్దాసుపత్రుల్లో అత్యాధునిక పరికరాల కొరత, సిబ్బంది కొరవడటంతో గత్యంతరం లేక సామాన్యులు ప్రైవేట్ దవాఖానలకు పరుగులు తీస్తున్నారు. ప్రాణం కాపాడుకోవడానికి ఉన్న భూములు, బంగారాన్ని అమ్ముకుంటూ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. పాలకులు కేవలం మాటలకే పరిమితం కాకుండా, ప్రతి ఆసుపత్రిలో ఫీజుల వివరాలు బహిరంగంగా ఉంచేలా చూడాలి. జిల్లా డీఎంహెచ్‌వో పరిధిలో ఉన్న అవినీతి నెట్‌వర్క్‌పై విజిలెన్స్ విచారణ జరిపించి, అనుమతుల్లేని నకిలీ దవాఖానలను తక్షణమే సీజ్ చేయాలి. బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి పారదర్శకమైన గ్రీవెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకున్నప్పుడే ప్రజారోగ్యానికి భరోసా దక్కుతుంది.

# ప్రజాసేవకే ..నా జీవితం అంకితం

- యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ భావోద్వేగ ప్రకటన
- గుట్టలో ఘనంగా మున్సిపల్ చైర్ పర్సన్ వాణి భరత్ గౌడ్ జన్మదిన వేడుకలు
- సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు యాదగిరిగుట్ట ప్రజలకు రుణపడి ఉంటానని ప్రకటించిన వాణి భరత్ గౌడ్
- జన్మదిన వేడుకలకు భారీగా హాజరైన స్థానిక ప్రజలు, చైర్పర్సన్‌కు ప్రముఖుల శుభాకాంక్షలు



**యాదగిరిగుట్ట అక్టోబర్ 17 వెలుతురు**
ప్రజాసేవకే తన జీవితం అంకితమని యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ప్రకటించారు. శనివారం యాదగిరిగుట్టలో ఆమె పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమెకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తదితర ప్రముఖులతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, వీఐపీలు అధికారులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సేవ కోసం తన జీవితాన్ని అంకితం చేస్తున్నానని ప్రకటించారు. తాను యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రజల సేవ చేసేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ప్రభుత్వ విప్ , స్థానిక శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు, యాదగిరిగుట్ట ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. యాదగిరిగుట్ట ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని ఆమె భావోద్వేగానికి గురయ్యారు. గతంలో యాదగిరిగుట్ట మున్సిపల్ లో కౌన్సిలర్ గా, అపోజిషన్ లీడర్ గా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, వారి సమస్యల పరిష్కారానికి యాదగిరిగుట్ట అభివృద్ధికి ఎనలేని కృషి చేశామని తెలిపారు . తమ కృషిని గుర్తించి ఈసారి యాదగిరిగుట్ట ప్రజలు తనకు గురుతరమైన బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు . యాదగిరిగుట్ట అభివృద్ధికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన ఎన్ని రకాల విమర్శలు చేసినా తమకు ప్రజల మద్దతు ప్రజల అండ ఉందని అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో సమగ్రమైన అభివృద్ధి చేసేందుకు ఆయా అవార్డుల కౌన్సిలర్ల సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. యాదగిరిగుట్టను తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రజా సేవలో ఉన్న తృప్తి ఎక్కడా ఉండదని తెలిపారు . తాను గతంలో కౌన్సిలర్ గా మున్సిపాలిటీలో అ-పోజిషన్ లీడర్ గా ఉన్న సమయంలోను యాదగిరిగుట్ట ప్రజలు ఎంతగానో ఆదరించారని, ప్రస్తుతం మున్సిపల్ చైర్పర్సన్ గా కూడా తాను అందిస్తున్న సేవలకు ప్రజలు మద్దతు పలుకుతున్నారని అన్నారు. తనకు అన్ని విధాలుగా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె కేక్ కట్ చేసి స్థానిక ప్రజలకు అభిమానులకు సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు స్థానికులు ప్రజలు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున హాజరై మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ కు శాలువాలు పూలమాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ నివాసం వద్ద బాణాసంచా పేలుళ్లు బ్యాండు మేళాలతో పెద్ద ఎత్తున సందడి చేశారు. గుండ్లపల్లి భరత్ గౌడ్ అభిమానులు , అనుచరులు స్థానిక ప్రజలు నృత్యాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# పోలీసులపైకే కారుతో దూకుడు

- 'ఆపరేషన్ కవచ్' తనిఖీల్లో యువకుడి హల్‌చల్
- అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు

**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17**
పోలీసుల వాహన తనిఖీల నుంచి తప్పించుకునేందుకు ఓ యువకుడు కారుతో బీభత్సం సృష్టించాడు. రాంగ్ రూట్‌లో అతి వేగంగా దూసుకెళ్తూ విధి నిర్వహణలో ఉన్న పోలీసులనే ఢీకొట్టే ప్రయత్నం చేశాడు. ఈ ఘటనలో నిందితుడిని అత్తాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి న్యాయస్థానం ఆదేశాలతో జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా చేపట్టిన 'ఆపరేషన్ కవచ్' తనిఖీల్లో భాగంగా అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. మొహదీపట్నం నుంచి అత్తాపూర్ వైపు 'ఘోస్ట్' అని రాసి ఉన్న సుజుకి ఫ్రాంక్స్ కారులో వస్తున్న మహమ్మద్ ఫహద్ ఉద్దీన్ (20).. రోడ్డుపై పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండటాన్ని గమనించి ఒక్కసారిగా కారును వెనక్కి తిప్పాడు. అనంతరం రాంగ్ రూట్‌లో అతి వేగంగా, ప్రమాదకరంగా కారును నడుపుతూ ప్రజలను, పోలీసులను భయాందోళనలకు గురిచేశాడు. ఈ క్రమంలో విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిపైకి కారును దూకించి ప్రాణాలకు ముప్పు కలిగించాడు. అప్రమత్తమైన అత్తాపూర్ ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, ఆయన బృందం చాకచక్యంగా వ్యవహరించి కారుతో పాటు యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు మహమ్మద్ ఫహద్ ఉద్దీన్ (20) సాలార్‌జంగ్ కాలనీ, తోలిచౌకి ప్రాంతానికి చెందిన విద్యార్థిగా పోలీసులు గుర్తించారు. అతడు నడుపుతున్న కారు నంబరు టీజీ 13 ఈ 2212 కాగా, దానిపై 'ఘోస్ట్' అని రాసి ఉంది. ఈ ఘటనపై అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 1113/2026 కింద భారతీయ న్యాయ సంహితలోని 109(1), 281, 125, 221 సెక్షన్లతో పాటు మోటారు వాహనాల చట్టంలోని 184, 119తో కలిపి 177 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అక్టోబర్ 16న నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

# షాపూర్ నగర్ డివిజన్‌లో దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) అక్టోబర్ 17:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలోని షాపూర్‌నగర్ డివిజన్ లోని హెచ్ఎంటీ కళ్యాణ మండపంలో కూన రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో టీమ్ ఖ.=.+ నిర్వహిస్తున్న దుర్గాదేవి పూజా కార్యక్రమానికి మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షులు ఖఖవీ ట్రస్ట్ అధినేత కూన శ్రీనివాస్ గౌడ్ వారి కుమారుడు కూన సాయి చరణ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న టీమ్ ఖ=+ సభ్యులను అభినందించారు. అనంతరం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూన రవీందర్ గౌడ్, మురళి గౌడ్, జగన్ గౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకుడు కూన రాఘవేందర్ గౌడ్‌తో పాటు రాంబాటి, వీరిశెట్టి, లక్ష్మీనారాయణ, బిల్లా వెంకటేష్, శ్రీనివాస్ (చిలుక), రామ్ చౌదరి,జగన్, సతీష్, హరీష్, ధనరాజ్, వెంకటేష్, అరుణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలు సాగు చేయాలి



**చౌటుప్పల్ వెలుతురు అక్టోబర్ 17:**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని ఆరెగూడెం గ్రామంలో గౌరవ వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ మరియు వ్యవసాయ కార్యదర్శి శ్రీ కే సురేంద్రమోహన్ ఐఏఎస్ గారు ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షపాత లోటు వల్ల వాడిపోయిన పత్తి పంటలను సందర్శించి రైతులతో ముచ్చటించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతు సంఘాలు (F-PO)ద్వారా పట్టు పరిశ్రమలను , పంట ఉత్పత్తులను రైతుల స్వయంగా కొనడం అమ్మడం ద్వారా అధిక లాభాలు పొందాలని సూచించారు. వరి వేసే రైతులు వరికి బదులుగా ఆయిల్ ఫాం పంట ద్వారా కూడా అధిక ఆదాయం పొందవచ్చు అని వివరించారు. ఈ సందర్భంగా పత్తి రైతులు వారి ఇబ్బందులను తెలియజేయగా పంట పరిస్థితులను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని వాళ్లకి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లా వ్యవసాయ అధికారిశ్రీ రమణారెడ్డి గారు, గౌరవ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీమతి కె. హేమలత గారు, మండల వ్యవసాయ అధికారి శ్రీ ముత్యాల నాగరాజు, ఉద్యాన అధికారి శ్రీమతి కవిత గారు వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీమతి వెన్నెల, ఎన్నపల్లి వెంకట్ రెడ్డిగారు ఉప సర్పంచ్ నిమ్మల సత్యనారాయణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**చౌటుప్పల్ వెలుతురు అక్టోబర్ 17:**
చౌటుప్పల్ లోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం ఆవరణలో 37 వ వార్షిక శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని శనివారం రోజున దేవస్థానం లో అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో శ్రీమతి ఒ శ్రీ గోశిక రవి - శ్రీలత దంపతుల సౌజన్యంతో చేనేత పట్టు వస్త్రం తో అలంకరించి మహిళా భక్తులచే కుంకుమార్చన కార్యక్రమం తదుపరి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీ గోశిక వినయ్ కుమార్ వైస్ చైర్మన్ గారు చౌటుప్పల్ పురపాలక సంఘం, శ్రీ బడుగు మోహన్ బాబు గారు అధ్యక్షులు, చేనేత సహకార సంఘం చౌటుప్పల, శ్రీ పిల్లలమర్రి మధుసూదన్ గారు 19 వ వార్డు కౌన్సిలర్, మాజీ ఎంపీటీసీ పెద్ది కృష్ణ గారు ఈ కార్యక్రమానికి విచ్చేసి అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటి అధ్యక్షులు శ్రీ గోలి శ్రీనివాస్ గారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు శ్రీ బడుగు జయప్రకాష్ గారు, ఉపాధ్యక్షులు శ్రీ నోముల రఘునాథ్ గారు, శ్రీ గోశిక బాలాజీ గారు, శ్రీమతి గోశిక చంద్రకళ నరసింహ గారు, కోశాధికారి బడుగు సుజాత నరసింహ గారు, సాంస్కృతిక కార్యదర్శి శ్రీ బడుగు క్రాంతి కుమార్ గారు, ప్రచార కార్యదర్శి శ్రీ కర్నాటి జనార్దన్ గారు, సమన్వయ కార్యదర్శులు శ్రీ బాల్యం అనిల్ కుమార్ గారు, శ్రీ గుర్రం సంతోష్ కుమార్ గారు మరియు, దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ కందగట్ల బిక్షపతి గారు, శ్రీ బడుగు లక్ష్మయ్య గారు, శ్రీ చిక్క నర్సింహ గారు, బడుగు శ్రీరాములు గారు, శ్రీ గుర్రం వెంకటేశం గారు, శ్రీ వనం ధనుంజయ గారు, శ్రీ గుర్రం పాండురంగ గారు, శ్రీ గోశిక నరసింహా గారు, చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు గోశిక శ్రీకాంత్ గారు, ప్రధాన కార్యదర్శి శ్రీ కాటబత్తిని భీమయ్య గారు, దుర్గా మాతృమండలి ప్రముఖ్ శ్రీమతి బడుగు సావిత్రి గారు మరియు శ్రీ భావనాఋషి కళానికేతన్ కార్యవర్గ సభ్యులు, శ్రీ దుర్గా ఉత్సవ కమిటీ పూర్వ అధ్యక్షులు, చేనేత పారిశ్రామిక సంఘం, చేనేత కార్మిక సంఘం, దుర్గా మాతృ మండలి సభ్యులు మరియు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# అసుర శక్తులపై దైవీశక్తుల విజయమే దసరా



**చౌటుప్పల్ వెలుతురు అక్టోబర్ 17:**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చౌటుప్పల ఖండ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాలు మరియు ఆయుధ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవాహ కంబాలపల్లి కృష్ణయ్య జి మాట్లాడుతూ, ఆధర్మంపై ధర్మం విజయం అదేవిధంగా అసురశక్తిపై దైవీశక్తి విజయం విజయదశమి అని అన్నారు. కార్యక్రమంలో స్వయంసేవకులు నియుద్ధ, ఆసనాలు ప్రదర్శించారు. చౌటుప్పల ఖండ కార్యవాహ బడుగు శ్రీరాములు "జయము జయము భరతమాత జయము నీకు జగన్మాత" గీత్ ఆలపించారు. కార్యక్రమం ముఖ్యఅతిథిగా ఆధ్యాత్మిక సేవా తత్పరులు ఉప్పల కృష్ణ గుప్తా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో ఖండ సహ కార్యవాహ మాతంగి రేణు కుమార్, సంపర్క ప్రముఖ ఏ. మహిపాల్ రెడ్డి, శారీర ప్రముఖ మోదుగు కమలాకర్ రెడ్డి, వ్యవస్థా ప్రముఖ కర్నాటి శ్రీనివాస్, ధర్మ జాగరణ ప్రముఖ డాక్టర్ వేముల నరసింహ , ముఖ్య శిక్షక్ చింత కింది సంపత్ కుమార్ , గోశిక బిక్షపతి, వర గంటి బోవయ్య, జక్కర్తి శేఖర్ మరియు స్వయం సేవకులు కార్యకర్తలు పాల్గొన్నారు . సంస్కృత భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖన పోటీ విజేతలకు బహుమతులు అందజేయనైనది

# జీహెచ్‌ఎంసీ ఉద్యోగులకు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ అమలు చేయాలి



**జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పణ**

**హైదరాబాద్, వెలుతురు, అక్టోబర్ 17:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (జుూా) కింద నగదు రహిత వైద్య చికిత్స సౌకర్యాన్ని జీహెచ్ఎంసీ ఉద్యోగులకు కూడా అమలు చేయాలని కోరుతూ రిటైర్డ్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, ఉద్యోగులు శనివారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌ను కలిశారు. యు. ప్రభాకర్ రావు, డి. కృష్ణారెడ్డి, జి. రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో కమిషనర్‌ను కలిసి, జీహెచ్ఎంసీ ఉద్యోగులకు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ అమలు చేయక పోవడం వల్ల వీరు ఎదురుకుంటున్న సమస్యల ను వివరించారు. ఈ పథకం ద్వారా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు నగదు రహిత వైద్య చికిత్స సౌకర్యం కల్పించాలని కోరుతూ కమిషనర్‌కు మెమోరాండం సమర్పించారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ ఆర్వీ కర్ణన్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# రైతాంగానికి అండగా నిలుద్దాం..

- 23న కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయండి ..
- కదిలిరావాలని రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ సునీల్ రావు పిలుపు



**కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 17:**
రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగం పట్ల తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వ మొద్దు నిద్రను మట్టుబెట్టేందుకే ఈనెల 23న కలెక్టరేట్ ఎదుట భారీ ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ సునీల్ రావు స్పష్టం చేశారు. తిమ్మాపూర్ అధ్యకులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం కు సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చేతికి వచ్చిన పంట సాగునీరు లేక కళ్ల ముందే ఎండిపోతుంటే ప్రభుత్వం చూస్తుదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం బావుల కింద ఉన్న నీళ్లతోనైనా పంటలను కాపాడుకుందామని రైతులు తాపత్రయపడుతుంటే, అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను తీవ్ర గోస పెడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతాంగానికి చిన్నచూపే దక్కిందని దుయ్యబట్టారు. పంటలను, రైతులను ఆదుకోవాల్సిన బాధ్యతను విస్మరించి రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, నిద్రమత్తులో ఉన్న ఈ ప్రభుత్వానికి కన్నువిప్పు కలిగించేందుకే బిజెపి ఆధ్వర్యంలో 23న ధర్నా కార్యక్రమాన్ని తలపెట్టామని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిర్వహించే ఈ పోరాటంలో రైతాంగం, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.



## బతుకమ్మ పండుగకు
# పటిష్ట ఏర్పాట్లు చేయాలి




- మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దు: మంత్రి పొన్నం ప్రభాకర్
- హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద బతుకమ్మ ఏర్పాట్లు, సుందరీకరణ పనుల పరిశీలన

**హుస్నాబాద్, వెలుతురు అక్టోబర్ 17:** హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శనివారం హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద బతుకమ్మ పండుగ ఏర్పాట్లను, చెరువు సుందరీకరణ పనులను, చెరువు కట్టపై నూతనంగా నిర్మిస్తున్న మైసమ్మ ఆలయ పనులను ఆయన పరిశీలించారు. బతుకమ్మ ఘాట్ మెట్ల వద్ద మాత్రమే కాకుండా, చెరువు వైపు ఇతర ప్రాంతాల్లో కూడా అవసరమైన చోట్ల బారికేడ్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మహిళలు, కుటుంబ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగను ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఆరేపల్లి చెరువు వద్ద కూడా బతుకమ్మ వేడుకల కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, ఆర్డీవో రామ్మూర్తి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం...

అనంతరం మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గ్లాస్ బ్రిడ్జి, కప్పుగుట్ట పర్యాటక అభివృద్ధి, అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఏర్పాటు వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. ఎల్లమ్మ చెరువుతో పాటు కొత్త చెరువు, పల్లె చెరువులను కూడా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. హుస్నాబాద్‌ను క్రీడారంగంలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కబడ్డీ అకాడమీని మంజూరు చేశామని, స్విమ్మింగ్ పూల్‌కు సంబంధించిన జీవో కూడా రానుందని తెలిపారు. హుస్నాబాద్‌లో స్టేడియం ఏర్పాటు చేయాల్సి ఉందని, నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. మల్లెచెట్టు చౌరస్తా నుంచి రహదారి అభివృద్ధి పనులు చేపడుతున్నామని, కొత్తపల్లి -హుస్నాబాద్, హుస్నాబాద్ - జనగామ మధ్య నాలుగు వరుసల రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యారంగంలో కోహెడలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం జరుగుతోందని, శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు భవనాల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. చిగురుమామిడిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఎల్కతుర్తిలో ఐఐటీ బ్రాంచ్, వంగరలో నవోదయ పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, సైదాపూర్‌కు మరో పబ్లిక్ స్కూల్ మంజూరు కానుందని తెలిపారు. అక్కన్నపేటలో పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో 250 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, అక్కన్నపేట, ఎల్కతుర్తి మండలాల్లో ఎమ్మార్వో కార్యాలయాలు మంజూరయ్యాయని, ఆర్డీవో కార్యాలయానికి సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రాజెక్టు కాలువలకు సంబంధించిన భూసేకరణ పనులు కొనసాగుతున్నాయని, భూసేకరణ పూర్తయిన వెంటనే కాలువల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఎంఎంఆర్ ప్యాకేజీ కింద కూడా పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. సాగునీటికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని, పంట పూర్తయ్యే వరకు రాత్రి వేళల్లో కూడా విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుత నీటి నిల్వలను వచ్చే వేసవిలో తాగునీటి అవసరాలకు కూడా వినియోగించుకోవాల్సి ఉందని, అందువల్ల నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు పంటలు సాగు చేయాలని, ఈ సీజన్‌లో వరి సాగును వాయిదా వేసే అంశాన్ని పరిశీలించాలని రైతులను కోరారు. ప్రకృతి వైపరీత్యాలు, ఎల్‌నినో ప్రభావం వంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, ఈ అంశాలపై కేబినెట్‌లో కూడా చర్చించినట్లు తెలిపారు. ఈ సమయంలో రాజకీయాలకు అతీతంగా రైతులకు అండగా నిలవాలని అన్ని వర్గాలకు విజ్ఞప్తి చేశారు. పల్లె పల్లెకు పొన్నం అన్న పల్లెల్లో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్నామని, సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచుకోవాలని ప్రజలకు సూచిస్తున్నామని చెప్పారు. గత పదేళ్లలో ఎన్ని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇచ్చారో ప్రజలకు తెలుసునని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం హుస్నాబాద్ నియోజకవర్గంలో ఒక్క ఏడాదిలోనే 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, హుస్నాబాద్ పట్టణంలో 500 ఇళ్లు కేటాయించామని తెలిపారు. గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చామని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ నిష్పక్షపాతంగా ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఎక్కడ ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనా సహించేది లేదని మంత్రి హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, ఆక్రమణలపై ప్రజలు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా ప్రజల సమస్యలను విజ్ఞాపనల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని పర్యాటకం, విద్య, వైద్యం, రహదారులు, సాగునీరు, క్రీడలు తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులందరూ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.

# సింగరేణి భవిష్యత్తుకు మన శ్రమే పునాది

- కార్మిక సంక్షేమం, సంస్థ విస్తరణే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- సింగరేణీయులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క
- బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షల లేఖ



**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17:** బతుకమ్మ, దసరా, దీపావళి పర్వదినాల సందర్భంగా సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులకు ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సుస్థిర భవిష్యత్తు కోసం కొత్త గనుల సాధన, థర్మల్, సోలార్ రంగంలో బహుముఖ విస్తరణకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క తెలిపారు. మారుతున్న బొగ్గు మార్కెట్‌లో పోటీని ఎదుర్కొంటూ సంస్థను మరింత సమర్థంగా తీర్చిదిద్దేందుకు కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సమష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. భూగర్భ, ఉపరితల గనుల్లో కఠిన పరిస్థితులను ఎదుర్కొంటూ కార్మికులు వెలికితీసే బొగ్గు తెలంగాణ విద్యుత్ అవసరాలకు, రాష్ట్ర అభివృద్ధికి చోదక శక్తి అని అన్నారు. ఎల్‌నినో ప్రభావం వంటి వాతావరణ సవాళ్ల వేళ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా నిరంతరంగా జరిగేలా మరింత బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మారుతున్న బొగ్గు మార్కెట్‌లో ఇతర సంస్థలతో పోటీపడాలంటే నాణ్యమైన బొగ్గును సరసమైన ధరకు అందించడం, ఉత్పాదకత పెంచడం, అనవసర ఖర్చులను తగ్గించడం అవసరమని భట్టి విక్రమార్క అన్నారు. కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, యాజమాన్యం సమన్వయంతో పనిచేయాలని, యంత్రాలను పూర్తి పని గంటలు సమర్థంగా వినియోగించాలని సూచించారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనలో భద్రతకు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకూడదని, ప్రతి కార్మికుడు క్షేమంగా ఇంటికి చేరడమే తొలి విజయమని స్పష్టం చేశారు. 137 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణిని భావితరాలకు మరింత బలంగా అందించేందుకు కొత్త గనుల సాధనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఒడిశాలోని నైనీ బొగ్గు గనికి అవసరమైన అనుమతులు సాధించి ఉత్పత్తి ప్రారంభించామని, తాడిచెర్ల-2 బ్లాక్‌కు మైనింగ్ లీజు పొందామని చెప్పారు. మణుగూరు ప్రకాశం ఖని ఓపెన్‌కాస్ట్-2 డిప్ సైడ్ బ్లాక్‌ను వేలం ద్వారా దక్కించుకున్నామని, సత్తుపల్లి-3, కోయగూడెం-3 బ్లాక్‌లను తిరిగి సాధించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని వివరించారు. బొగ్గుతో పాటు విద్యుత్, పునరుత్పాదక ఇంధనం, బంగారం, రాగి, ఇతర కీలక ఖనిజాల రంగాల్లోనూ సంస్థను విస్తరించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.

**కార్మికుల సంక్షేమానికి చర్యలు**

కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఇటీవల నిర్వహించిన సమీక్షలో పలు ఆదేశాలు ఇచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సుమారు 250 నుంచి 300 డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలను వేగవంతం చేయాలని, మారు పేర్లకు సంబంధించిన సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించాలని సూచించినట్లు చెప్పారు. సింగరేణి భూముల్లో అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, కార్మికుల సొంతింటి కల నెరవేర్చేందుకు నెహ్రూ హౌసింగ్ కాలనీల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. శిథిలావస్థకు చేరిన క్వార్టర్ల స్థానంలో కొత్త నివాసాల నిర్మాణం, కార్మిక కాలనీల అభివృద్ధి, ఏరియా ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు, క్యాథ్ ల్యాబ్ సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టినట్లు వివరించారు. ఆరు నెలలకొకసారి సేఫ్టీ కిట్లు పంపిణీ చేయాలని, పెర్క్స్, అలవెన్సులపై ఆదాయపు పన్నుకు సంబంధించిన కార్మికుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని యాజమాన్యానికి సూచించినట్లు పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సాధించిన రూ. 1,754 కోట్ల నికర లాభాల్లో 34 శాతం, అంటే సుమారు రూ. 596 కోట్లను కార్మికులకు లాభాల వాటా బోనస్‌గా పంపిణీ చేసినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. అర్హులైన ప్రతి రెగ్యులర్ ఉద్యోగికి సగటున రూ. 1,53,912 అందిందని, కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 5,500 చెల్లించినట్లు చెప్పారు. సింగరేణి లాభాల్లో కార్మికులకు వాటా అందించడం వారి కృషికి ఇచ్చే గుర్తింపని అన్నారు. “సింగరేణి విస్తరణకు అవసరమైన చొరవ తీసుకోవడం మా బాధ్యత. సంస్థను శ్రమతో, ఐక్యతతో అత్యుత్తమంగా తీర్చిదిద్దడం మీ వంతు. ఈ సంస్థను మన పూర్వీకులు కష్టపడి నిర్మించారు. దాన్ని కాపాడి, మరింత అభివృద్ధి చేసి భావితరాలకు అందించడం మనందరి ఉమ్మడి బాధ్యత” అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# అమర పోలీసుల స్ఫూర్తితో 157 మంది రక్తదానం

### గ్రేహౌండ్స్ ప్రధాన కార్యాలయంలో రక్తదాన శిబిరం




**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17:** పోలీసు స్మారక వారోత్సవాల సందర్భంగా గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాలకు చెందిన 157 మంది పోలీసు సిబ్బంది రక్తదానం చేశారు. హైదరాబాద్‌లోని గ్రేహౌండ్స్ ప్రధాన కార్యాలయంలో శని వారం నిర్వహించిన ఈ రక్త దాన శిబిరంలో కమాండోలు, సీనియర్ అధికారులు, ప్రొబేషనరీ డీఎస్పీలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ప్రజాసేవతో పాటు ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడటంలోనూ ముందుంటామని పోలీసులు ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. గ్రేహౌండ్స్‌లో మూడు వారాల పాటు ‘జంగిల్ ఆపరేషన్స్ అండ్ సర్వైవల్ టాక్టిక్స్’లో శిక్షణ పొందుతున్న 30 మంది ప్రొబేషనరీ డీఎస్పీలు సైతం రక్తదానం చేశారు. తెలంగాణ గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాల డీజీపీ (ఆపరేషన్స్) డాక్టర్ అనిల్‌కుమార్ (ఐపీఎస్) కార్యక్రమంలో పాల్గొన్నారు. రక్తదాతలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్లు ఎం.డి. అష్ఫాక్, ఎ. వెంకటేశ్వర్లు, పి.వి. నారాయణస్వామి, స్క్వాడ్రన్ కమాండర్లు బి. శంకరయ్య, జి. రాజు, ఆక్టోపస్ అదనపు ఎస్పీ సి.హెచ్. రఘునందన్‌రావు, గ్రేహౌండ్స్ వైద్యాధికారులు డాక్టర్ ఎం. శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ పి. మంజురెడ్డి, ఆక్టోపస్ వైద్యాధికారి డాక్టర్ పి. శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ సహకారంతో శిబిరాన్ని నిర్వహించారు.

## పట్టభద్రుల ఓటరు నమోదుపై స్పష్టత ఇవ్వాలి



**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17 :** హైదరాబాద్‌తో పాటు ఇతర నగరాల్లో ఐటీ, ఆర్థిక, కార్పొరేట్ రంగాల్లో పనిచేస్తున్న యువ పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై స్పష్టత ఇవ్వాలని టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీ తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారిని కోరింది. ఈ మేరకు కమిటీ చైర్మన్ పులిపాటి రాజేష్ కుమార్, ఎస్ఎస్ఏ చైర్మన్ గంప వేణు, టీపీసీసీ ఈసీసీసీ సభ్యుడు గోపిశెట్టి రాఘవేందర్ శనివారం వినతిపత్రం సమర్పించారు. హైదరాబాద్ దేశంలోనే ప్రముఖ ఐటీ, పారిశ్రామిక, కార్పొరేట్ కేంద్రంగా అభివృద్ధి చెందిందని, రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన వేలాది మంది పట్టభద్రులు ఇక్కడ ఉద్యోగాలు చేస్తూ నివసిస్తున్నారని వారు పేర్కొన్నారు. అయితే, స్వస్థలాల్లో సాధారణ ఓటరుగా నమోదై ఉండటం, హైదరాబాద్‌లో తాత్కాలికంగా నివసించడం వంటి కారణాలతో పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే అర్హత, విధివిధానాలపై చాలామందికి స్పష్టత లేదన్నారు. పట్టభద్రుల ఓటరు నమోదుకు సంబంధించిన ఫారం-18 దరఖాస్తులో సాధారణ ఓటరు గుర్తింపు కార్డు వివరాల పాత్ర, పట్టభద్రుల నియోజకవర్గాన్ని నిర్ణయించే విధానం, తాత్కాలిక నివాసాన్ని సాధారణ నివాసంగా పరిగణించే ప్రమాణాలపై అధికారిక మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. ప్రజాప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్ 19 ప్రకారం సాధారణ నివాసానికి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, అద్దె ఇళ్లలో ఉంటున్న ఉద్యోగులు అద్దె ఒప్పందాలు, సంస్థల హెచ్ఆర్ ధ్రువీకరణ పత్రాలు, స్థానిక వినియోగ బిల్లులను నివాస ధ్రువీకరణ పత్రాలుగా సమర్పించవచ్చా అనే అంశంపై స్పష్టత ఇవ్వాలన్నారు. తెలంగాణలోని ఇతర జిల్లాలకు చెందిన పట్టభద్రులు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి హైదరాబాద్‌లో ఉద్యోగాలు చేస్తున్నవారు తమ ప్రస్తుత నివాసం ఆధారంగా ఏ పట్టభద్రుల నియోజకవర్గంలో నమోదు చేసుకోవాలి? ఇతర రాష్ట్రాల్లో సాధారణ ఓటరుగా నమోదైనవారు తెలంగాణలో పట్టభద్రుల ఓటరు జాబితాలో చేరేందుకు వర్తించే అర్హతలేమిటి? ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరు నమోదును నివారించేందుకు అనుసరించాల్సిన విధానం ఏమిటి? అనే అంశాలపై ఎన్నికల సంఘం స్పష్టమైన సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైటెక్ సిటీ, గచ్చిబౌలి, మాదాపూర్ వంటి ప్రధాన ఐటీ ప్రాంతాల్లో వేలాది మంది పట్టభద్రులు ఉద్యోగరీత్యా తాత్కాలికంగా నివసిస్తున్నారని పేర్కొన్నారు. వీరికి ఓటరు నమోదు విషయంలో స్పష్టత లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పట్టభద్రుల నియోజకవర్గాన్ని నిర్ణయించే ప్రమాణాలు, ఆమోదయోగ్యమైన నివాస ధ్రువీకరణ పత్రాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన పట్టభద్రుల అర్హతలు, ఫారం-18 దరఖాస్తు విధానంపై సమగ్ర మార్గదర్శకాలు లేదా తరచుగా అడిగే ప్రశ్నల రూపంలో వివరణ విడుదల చేయాలని కోరారు. యువత, ముఖ్యంగా విద్యావంతులైన ఉద్యోగులు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనేందుకు పారదర్శకమైన విధానాలు, సరైన సమాచారం అవసరమని వారు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేస్తే అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై నెలకొన్న సందిగ్ధతలు తొలగుతాయని పులిపాటి రాజేష్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# అనాథ బాలికకు అన్నగా అండ

- కేసముద్రం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ భరోసా!
- నాయనమ్మను కోల్పోయిన బొద్దుల అఖిలకు అండగా నిలిచి.. చదువు, భవిష్యత్తుకు భరోసా
- కుటుంబానికి ఒక క్వింటాల్ బియ్యం, రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేత
- ధనముంటే సరిపోదు.. ఆపదలో ఆదుకునే గుణముండాలి: పీసీసీ సభ్యుడు గుగులోత్ దస్రు నాయక్



**కేసముద్రం, వెలుతురు అక్టోబరు 17:** కన్నవారికి దూరమై , నాయనమ్మే సర్వస్వంగా బతుకుతున్న ఆ బాలికకు ఆ ఆసరా కూడా దూరమైంది. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న బొద్దుల అఖిలకు కేసముద్రం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ అండగా నిలిచారు. ‘నువ్వు ఒంటరిదానివి కాదు.. నీకు అన్నగా నేనున్నా’ అంటూ ఆప్యాయంగా భరోసానిచ్చారు. అంతటితో ఆగకుండా ఆ కుటుంబానికి ఒక క్వింటాల్ బియ్యం, రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన బొద్దుల అఖిల జీవితం చిన్ననాటి నుంచే విషాదాలతో నిండిపోయింది. అఖిల తల్లి,తండ్రి బొద్దుల శ్రీనివాస్ రెండేళ్ల వయసులోనే దూరమై కన్నవారి ప్రేమను కోల్పోయి అనాధలాగా మిగలాగా అప్పటి నుంచి నాయనమ్మ స్వరాజ్యం ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ అఖిలను అల్లారుముద్దుగా పెంచి పోషించింది. తనకు ఉన్నదంతా మనవరాలి భవిష్యత్తేనని భావించి, ఆమె చదువుకు అండగా నిలిచింది. నాయనమ్మ ప్రోత్సాహంతో చదువులో రాణించిన అఖిల కాట్రపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతిని ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. ప్రస్తుతం వరంగల్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ విద్యాసంస్థలో ఉన్నత విద్య అభ్యసిస్తోంది. ఇలాంటి సమయంలో నాయనమ్మ స్వరాజ్యం మరణించడంతో అఖిలకు దిక్కెవరనే ప్రశ్న ఎదురైంది. తనను కంటికి రెప్పలా కాపాడిన నాయనమ్మ దూరం కావడంతో ఆ బాలిక కన్నీరుమున్నీరైంది. సర్వస్వం నాయనమ్మే అనుకొని బ్రతుకుతున్న అఖిల చివరకు ఆమెకే తలకొరవి పెట్టాల్సిన కన్నీటి సముద్రం లో పడేసాడు దేవుడు అని గ్రామ ప్రజలు పాప ను చూసి కన్నీటి పర్యంతం అవుతున్నారు దీనితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

అఖిలకు అన్నగా అండగా సమ్మయ్య గౌడ్ అఖిల నాయనమ్మ స్వరాజ్యం మరణవార్త ను కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జల్లే యాకంభ్రం, ప్రభాకర్ ద్వారా తెలుసుకున్న కేసముద్రం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ వెంటనే కాట్రపల్లి గ్రామానికి చేరుకున్నారు. నాయనమ్మను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న అఖిలను పరామర్శించి ధైర్యం చెప్పారు. ‘నువ్వు ఒంటరిదానివి కావు.. నీకు ఒక అన్నగా నేను అండగా ఉంటాను. నీ చదువు, భవిష్యత్తు విషయంలో నీకు తోడుగా నిలుస్తాను’ అంటూ భరోసానిచ్చారు. అంతేకాకుండా ఆ కుటుంబానికి ఒక క్వింటాల్ బియ్యం, రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి తక్షణ సహాయం అందించడంతో పాటు బాలిక భవిష్యత్తుపై భరోసా కల్పించారు. గ్రామ పెద్దలు, కుల సంఘం నాయకులతో కలిసి అంత్యక్రియల నిర్వహణలోనూ భాగస్వామ్యమయ్యారు.

**ధనముంటే సరిపోదు.. ఆపదలో ఆదుకునే గుణముండాలి**

ఈ సందర్భంగా బిపీసీసీ సభ్యుడు గుగులోత్ దస్రు నాయక్ మాట్లాడుతూ, కేవలం ధనం ఉంటే సరిపోదని, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునే మంచి మనసు ఉండాలని పేర్కొన్నారు. నాయనమ్మను కోల్పోయి అనాథగా మిగిలిన బాలికకు అన్నగా అండగా నిలవడంతో పాటు, ఆమె కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ సేవాభావాన్ని అభినందించారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సర్పంచ్ ఎదురబోయిన సురయ్య,జల్లె యాకాంభ్రం మాట్లాడుతూ మన కేసముద్రం లోనే కాకుండా మండలం లోని అన్ని గ్రామాల్లో ఏ కాదుభీదవాడి ఇంట్లో విషాదం జరిగినా, ఆపదలో ఉన్నా సమ్మిగౌడ్ దృష్టికి తీసుకెళ్లండి అనే రీతిలో సమ్మిగౌడ్ సేవలు ఉన్నాయని,బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్న సమ్మన్న సేవలు మరువలేనివి అన్నారు.. అఖిలకు భవిష్యత్తులోనూ తోడ్పాటు అందిస్తామని తెలిపారు. నాయనమ్మను కోల్పోయిన బాలికకు ఆప్యాయతను పంచుతూ, ఆమె కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ స్పందనపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో సామల నర్సయ్య ఉపసర్పంచ్ షాగంటి యాదగిరి, సిరికొండ మల్లయ్య, పుట్ట ప్రభాకర్, జాటోత్ లక్ష్మణ్, రుద్ర యాదగిరి, దాసరి శ్రీనివాస్, బేతూ సత్యం, సాంబారి వీరాస్వామి, కర్పూరపు వెంకటేశ్వర్లు, నల్లగొప్పుల సాయిలు, బోదాసు చంద్రయ్య, సిరికొండ వెంకన్న, అడప రవీందర్, ఓర్సు ముత్తయ్య, నాయిని స్వామి, యెడల్లి దేవరాజు,దేవులపల్లి కట్టయ్య,జినుకల శ్రావన్, నూణావత్ మాను, పాలికోజు బీష్మచారి, కాంగ్రెస్ పార్టీ పెద్దలు, పద్మశాలి కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

# క్రీడల్లో గెలుపోటములు సహజం

### -క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి: మంత్రి వాకిటి శ్రీహరి




**వనపర్తి, వెలుతురు, అక్టోబర్ 17 :** క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి యువతకు పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన వనపర్తి ఛాంపియన్‌షిప్ కప్-2026 ముగింపు కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డి. సునీతా రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వనపర్తి జిల్లా కలెక్టర్‌కు ట్రోఫీ నిర్వహించాలని వచ్చిన వినూత్న ఆలోచన అభినందనీయమన్నారు. యువతను క్రీడల వైపు మళ్లించాలనే ముఖ్యమంత్రి ఆలోచనకు అనుగుణంగా ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. విద్యార్థులు చిన్నచిన్న సమస్యలకే కుంగిపోకుండా, క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందించుకోవాలని సూచించారు. యువతకు మానసిక స్థైర్యాన్ని అందించేలా క్రీడా మైదానాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. వచ్చే దసరాకు రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఈ తరహా ట్రోఫీ లు నిర్వహించడం జరుగుతుందన్నారు. మన క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించే సత్తా కలిగి ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. వనపర్తి క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. నిఖత్ జరీన్, మహమ్మద్ సిరాజ్ వంటి క్రీడాకారులు తమ ప్రతిభతో దేశానికి గుర్తింపు తీసుకొచ్చారని గుర్తుచేశారు. డిసెంబర్ లో ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా 22 క్రీడాంశాల్లో, 29 రాష్ట్రాల క్రీడాకారులతో పోటీలు మన రాష్ట్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలని, ప్రతిభకు తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. ఆట ఎవరి సొత్తు కాదని, నైపుణ్యం, క్రమశిక్షణ, అంకితభావం ఉన్నవారే విజయాలు సాధిస్తారని చెప్పారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని నిరంతరం కృషి చేస్తే విజయం సాధ్యమవుతుందని మంత్రి వాకిటి శ్రీహరి

# యాంటీ-ఇండియా ఎవరో తెలిసిపోయింది

- అసదుద్దీన్ ఓవైసీపై కేంద్రమంత్రి ప్రశంసలు
- ఎలాన్ మస్క్‌పై ఓవైసీ స్పందనకు ప్రశంసలు
- భారత వ్యతిరేక ముఠా ఎవరో అర్థమైంది అంటూ వ్యాఖ్యలు
- ప్రతిపక్ష నేతలు ఓవైసీని చూసి నేర్చుకోవాలని హితవు



**న్యూఢిల్లీ, వెలుతురు అక్టోబర్ 17 :** కేంద్రమంత్రి కిరెన్ రిజిజు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీపై ప్రశంసలు కురిపించారు. ఓవైసీ ముస్లిం-కేంద్రీకృత విధానాలను వ్యతిరేకిస్తున్నప్పటికీ, భారతదేశ జాతీయ ప్రయోజనాల విషయంలో ఆయన చాలా హేతుబద్ధంగా మాట్లాడుతారని రిజిజు అన్నారు. ప్రతిపక్ష నేతలు ఓవైసీని చూసి నేర్చుకోవాలని, ఇప్పుడు "భారత వ్యతిరేఖ ముఠా ఎవరో అర్థమైంది" అని సోషల్ మీడియాలో రిజిజు పోస్ట్ పెట్టారు. ఇటీవల, ఎలాన్ మస్క్ భారత్‌లో స్టార్‌లింక్ అనుమతులపై ప్రధాని నరేంద్రమోడీని టార్గెట్ చేస్తూ విమర్శలు చేశారు. భారతదేశానికి నిజమైన ప్రధాని ముఖేష్ అంబానీ అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనిపై రాజకీయ దుమారం చెలరేగింది. రాహుల్ గాంధీ మస్క్ పోస్టుకు స్పందిస్తూ.. "ఎలాన్ భారతదేశానికి స్వాగతం. ఆరెండో వ్యక్తి గురించి తెలిసే వరకు ఆగు" అంటూ వ్యాఖ్యానించారు. గౌతమ్ అదానీ గురించి రాహుల్ పరోక్షంగా ఈ కామెంట్స్ చేసినట్లు అర్థమవుతుంది. మస్క్ చేసిన ఈ వ్యాఖ్యలపై ఓవైసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని వ్యతిరేకించడానికీ , భారతదేశ నిర్ణయాలను ప్రశ్నించే హక్కు ను ఒక విదేశీ వ్యాపారవేత్తకు ఇవ్వడానికీ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఆయన ఎత్తి చూపారు. మస్క్ ప్రధాని మోడీకి వ్యతిరేకంగా ఉన్నారని, ఇకపైన ఉంటారని అన్నారు. అయితే, అంతమాత్రాన ఒక విదేశీ వ్యాపారవేత్త భారత ప్రధానిపై అలాంటి వ్యాఖ్యలు చేయడానికి అనుమతించకూడదని అన్నారు.

### కెపిహెచ్బి 4వ ఫేజ్ సమస్యలపై

# అధికారుల నిర్లక్ష్యం ఎందుకు?



**కూకట్ పల్లి అక్టోబర్ 17 వెలుతురు:** కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని జనసేన నాయకుడు కొల్లా శంకర్ ప్రశ్నించారు. కాలనీలో పార్కుల నిర్వహణ అధ్వానంగా మారడం, పిచ్చిమొక్కలు పెరిగిపోవడం, పాముల సంచారం, రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయనే ఫిర్యాదులపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.

**నిర్వహణకు నోచుకోని పార్కులు**

కేపీహెచ్‌బీ 4వ ఫేజ్‌లోని పార్కులు సరైన నిర్వహణ లేకపోవడంతో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో నిండిపోతున్నాయని కొల్లా శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. పార్కులను పరిశుభ్రంగా ఉంచాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో వాటి పరిస్థితి అధ్వానంగా మారుతోందని విమర్శించారు. పిచ్చిమొక్కల మధ్య పాములు సంచరిస్తూ ఇళ్లలోకి వస్తున్నాయని, రాత్రివేళల్లోనే కాకుండా పగటిపూట కూడా పాములు కనిపిస్తుండటంతో స్థానికులు, ముఖ్యంగా చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు.

**పార్కుల్లో అసాంఘిక కార్యకలాపాలపై చర్యలు తీసుకోవాలి**

కాలనీలోని కొన్ని పార్కులు రాత్రివేళల్లో మద్యం సేవించడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు వేదికలుగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గంజాయి, మద్యం సేవిస్తూ స్థానికులకు, మహిళలకు ఇబ్బందులు కలిగిస్తున్నారనే ఫిర్యాదులపై పోలీసులు దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పోలీసు గస్తీని పెంచి, ఇలాంటి కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేశారు.

**తక్షణమే స్పందించాలి :** నివాస ప్రాంతాల్లో పార్కుల నిర్వహణ, పారిశుద్ధ్యం, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని కొల్లా శంకర్ స్పష్టం చేశారు. 4వ ఫేజ్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా పార్కులను శుభ్రపరచాలని, పాముల బెడద నివారణకు చర్యలు చేపట్టాలని, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు ఆళ్ల నరేంద్ర (అడ్వకేట్), వీర మహిళలు, పాల్గొన్నారు.

# దుర్గామాత మండపం వద్ద ఘోరం

- తొక్కిసలాటలో 17 మంది మృతి
- 15 మందికి పైగా గాయాలు..
- ఉత్తర కోల్‌కతాలోని చోర్‌బగన్‌లో ఘటన



**కోల్‌కతా, వెలుతురు, అక్టోబర్ 17 :** కోల్‌కతాలో జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. దుర్గాదేవి మండపం వద్ద తొక్కిసలాట జరిగి 17 మంది మరణించగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. ఉత్తర కోల్‌కతాలోని చోర్‌బగన్ ప్రాంతంలో అమ్మవారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. రాత్రి ఏడున్నర గంటల తర్వాత ఒక్కసారిగా వర్షం మొదలుకావటంతో భక్తులందరూ మండపంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈక్రమంలో తోపులాట జరిగి చాలా మంది గాయపడినట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను వెంటనే కోల్‌కతా మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. సమాచారం అందుకున్న బెంగాల్ సీఎం సువేందు అధికారి, ఆరోగ్య శాఖ మంత్రి శారద్వత్ ముఖర్జీతోపాటు పలువురు ఉన్నతాధికారులు ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. మరోవైపు ఈ ఘటనపై మాజీ సీఎం మమతాబెనర్జీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా మృతుల కుటుంబాలకు తన సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50వేలు చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు.

# కల్వకుంట్ల కుటుంబానికే నీళ్లు, నిధులు, నియామకాలు



**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17 :** తెలంగాణ రాష్ట్రాన్ని నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాధించుకుంటే.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆ ఫలాలు కల్వకుంట్ల కుటుంబానికే దక్కాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ బాల్మూర్ వెంకట్ విమర్శించారు. తెలంగాణ ఉద్యమ నినాదాన్ని కేసీఆర్ తన కుటుంబ స్వార్థం కోసం ఉపయోగించు కున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు కల్వకుంట్ల కుటుంబం తెచ్చిన కరువేనని వ్యాఖ్యానించారు. కాసుల కోసం కక్కుర్తిపడి నిర్మించాల్సిన చోట ప్రాజెక్టులు నిర్మించలేదని, కాళేశ్వరం నీళ్లు తన ఫామ్‌హౌస్‌కు చేరేలా కేసీఆర్ వ్యవహరించారని ఆరోపించారు. నియామకాల విషయంలోనూ కుటుంబ సభ్యులు, బంధువులకే ప్రాధాన్యమిచ్చారని విమర్శించారు. నిధుల విషయానికొస్తే ప్రభుత్వ ఖజానా ఖాళీ కాగా, విరాళాల రూపంలో బీఆర్ఎస్ ఖాతా నిండిందని అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని నిధులు దారి మళ్లించారని, భూములు, వ్యాపారాలు పెంచుకున్నారే తప్ప ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదని విమర్శించారు.

**తప్పులు చేసి ప్రజా ప్రభుత్వంపై నిందలా?**

తెలంగాణ కోసం అన్ని వర్గాల ప్రజలు పోరాడితే, బాగుపడింది మాత్రం కల్వకుంట్ల కుటుంబమేనని బాల్మూర్ వెంకట్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం ఉన్న పరిస్థితుల్లో, తెలంగాణలో మాత్రమే ప్రభుత్వమే కరువుకు కారణమైనట్లు బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. హరీశ్ రావు చేపట్టిన ధర్నా రైతుల కోసం కాదని, వారి మామ ఫామ్‌హౌస్‌కు నీళ్లు అందించాలనే ఉద్దేశంతోనేనని ఆరోపించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ నేతలు ఏం చేశారో ప్రజలు గమనించే వారిని గడప దాటించారని పేర్కొన్నారు. నిపుణుల సలహాలు తీసుకుని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి ఉంటే, ప్రస్తుత కష్టకాలంలో అది ఉపయోగపడేదని అన్నారు. గతంలో చేసిన తప్పులన్నీ చేసి, ఇప్పుడు ప్రజా ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసేందుకు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఎన్ని ఆరోపణలు చేసినా వాస్తవ పరిస్థితులు ఏమిటో ప్రజలందరికీ తెలుసని బాల్మూర్ వెంకట్ స్పష్టం చేశారు.

### తెలంగాణ ఆడపడుచులకు

# సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొప్పుల ప్రవీణ్‌కుమార్**



**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17:** తెలంగాణ ఆడపడుచులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొప్పుల ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని, ఐక్యతను, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరియాలని, మహిళలు, రైతులు, కార్మికులు సహా రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆడపడుచుల జీవితాల్లో ఆనందం, ఆశలు, నూతనోత్సాహం నిండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వానికి, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొప్పుల ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు.

### నవరాత్రి వేడుకల్లో

# సినిమా పాటలకు డ్యాన్స్ చేస్తే కఠిన చర్యలు

- మద్రాస్ హైకోర్టు సంచలన ఆదేశాలు
- పోలీసుల అనుమతి నిబంధనలు ఉల్లంఘిస్తే తక్షణ చర్యలు



**చెన్నై, వెలుతురు అక్టోబర్ 17:** నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలు సినిమా పాటలకు డ్యాన్సులు చేస్తే తక్షణ చర్యలు తీసుకోవాలని మద్రాస్ హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు తమిళనాడు పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సినిమా పాటలకు నృత్యాలు చేయడంపై మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ వ్యవహారంపై విచారణ చేపట్టిన న్యాయస్థానం, ఉత్సవాల నిర్వహణకు పోలీసులు విధించిన నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తే తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. నవరాత్రి ఉత్సవాల పేరుతో సినిమా పాటలకు నృత్యాలు నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ భారత్ హిందూ మున్నాని రాష్ట్ర కార్యదర్శి ఢిల్లీ బాబు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నవరాత్రి పండుగను జరుపుకుంటారని, ఈ సందర్భంగా ముగ్గురు దేవతల కథలను పాటలు, నృత్యాల ద్వారా తర్వాతి తరాలకు అందిస్తారని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. కానీ ఇప్పుడు డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో చెన్నైలోని ప్రైవేటు హోటళ్లలో నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. చెన్నైలోని రాయపేటలో ఉన్న ఎక్స్‌ప్రెస్ అవెన్యూ మాల్‌లో గతేడాది గుజరాత్‌కు చెందిన ఓ సంస్థ దుర్గాదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసి సినిమా పాటలతో నృత్య కార్యక్రమాలు నిర్వహించిందని తెలిపారు. ఈ ఏడాది కూడా అదే తరహా కార్యక్రమానికి అనుమతి లభించిందని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# దుర్గమ్మవారిని దర్శించుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి



కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) అక్టోబర్ 17: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ పరిధిలో శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి నవరాత్రుల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఆలయ ధర్మకర్త కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి దేవి నవరాత్రుల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని వారు శ్రీ కనకదుర్గ అమ్మవారిని ప్రార్థించారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలన్ నర్సింహా రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డీసీసీ సభ్యులు రావూరి మౌళేశ్వర్ రావు, డివిజన్ అధ్యక్షులు వారాగాని వాసు, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నాయకులు టేకుల ప్రవీణ్ రెడ్డి, శ్రీశైలం, లక్ష్మణ్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి-కావేరీ లింకుతో తెలంగాణకు జలద్రోహం

## రేవంత్ మౌనం వీడాలి.. తెలంగాణ నీటి హక్కులను కాపాడాలి

### చంద్రబాబు ప్రతిపాదనలపై హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17 :

గోదావరి-కావేరీ నదుల అనుసంధానం పేరుతో తెలంగాణ నీటి హక్కులను కాలరాసే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాను దెబ్బతీసేలా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొత్త ప్రతిపాదనలు తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. ఈ నెల 3న ఢిల్లీలో జరగనున్న జాతీయ జల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) సమావేశం ఎజెండాలో గోదావరి-కావేరీ అనుసంధానాన్ని చేర్చడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగించే ప్రతిపాదనలను అడ్డుకోవాల్సిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మౌనంగా ఉండటం రాష్ట్రానికి ద్రోహం చేయడమేనని మండిపడ్డారు. శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.

### పోలవరం నుంచి బొల్లపల్లి మీదుగా నీటి తరలింపు

గోదావరి జలాలను తరలించేందుకు తొలుత పోలవరం-బనకచర్ల, ఆ తర్వాత పోలవరం-నల్లమలసాగర్ ప్రతిపాదనలను తెరపైకి తెచ్చారని హరీశ్‌రావు పేర్కొన్నారు. అవి ముందుకు సాగకపోవడంతో ఇప్పుడు గోదావరి-కావేరీ నదుల అనుసంధానం పేరుతో మరో ప్రతిపాదనను తీసుకొచ్చారని విమర్శించారు. పోలవరం నుంచి బొల్లపల్లి, నాగార్జునసాగర్, సోమశిల మీదుగా కావేరీకి నీటిని తరలించే ప్రణాళికతో తెలంగాణను పక్కనపెడుతున్నారని ఆరోపించారు. నాగార్జునసాగర్ ద్వారా నీటిని తరలిస్తే తెలంగాణకు కూడా ప్రయోజనం ఉంటుందని, బొల్లపల్లి రిజర్వాయర్‌ను వినియోగిస్తే రాష్ట్రానికి నష్టం వాటిల్లుతుందని అన్నారు. బొల్లపల్లి రిజర్వాయర్‌లో 150 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునేలా చంద్రబాబు ప్రతిపాదిస్తున్నారని విమర్శించారు.

అక్టోబర్ 7న చంద్రబాబు కేంద్రానికి రాసిన లేఖలో ఇచ్చంపల్లి లేదా సమ్మక్కసాగర్ నుంచి నీటిని మళ్లిస్తే ఆంధ్రప్రదేశ్‌కు నష్టం కలుగుతుందని పేర్కొన్నారని హరీశ్‌రావు తెలిపారు. పోలవరం, ఇతర ప్రాజెక్టుల నీటి వినియోగంపై ప్రభావం పడుతుందని లేఖలో అభ్యంతరం వ్యక్తం చేశారని చెప్పారు. గతంలో ఇచ్చంపల్లి నుంచి నాగార్జునసాగర్ మీదుగా గోదావరి--కావేరీ అనుసంధానానికి ప్రతిపాదనలు ఉన్నాయని, దీనిపై వివిధ రాష్ట్రాలతో చర్చలు కూడా జరిగాయని గుర్తుచేశారు. తెలంగాణకు ప్రయోజనం చేకూర్చే మార్గాన్ని పక్కనపెట్టి, రాష్ట్రానికి నష్టం కలిగించే విధంగా ప్రతిపాదనలు మార్చడం ఏమిటని ప్రశ్నించారు.

### తెలంగాణకు 43 టీఎంసీల వాటా

ఛత్తీస్‌గఢ్ వినియోగించుకోని 148 టీఎంసీల జలాలను గోదావరి-కావేరీ అనుసంధానానికి మళ్లించాలనే లక్ష్యంతో ఎన్‌డబ్ల్యూడీఏ ప్రణాళిక రూపొందించిందని హరీశ్‌రావు వివరించారు. ఈ నీటిలో తెలంగాణకు 43 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 44 టీఎంసీలు, తమిళనాడుకు 42.5 టీఎంసీలు, పుదుచ్చేరికి 2.5 టీఎంసీలు, కర్ణాటకకు 16 టీఎంసీలు కేటాయించే ప్రతిపాదన ఉందని తెలిపారు. అయితే, తెలంగాణకు రావాల్సిన నీటి వాటాకు భరోసా ఇవ్వకుండా ప్రాజెక్టు మార్గాన్ని మార్చడం సరికాదన్నారు. ఇచ్చంపల్లి నుంచి నాగార్జునసాగర్ మీదుగా అనుసంధానం జరిగితే ఉమ్మడి వరంగల్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో 2,38,236 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి కేటాయించిన 968 టీఎంసీల నీటిపై స్పష్టత ఇవ్వాలని, అనుసంధానం ద్వారా తరలించే నీటిలో 50 శాతం తెలంగాణకు ఇవ్వాలని బీఆర్ఎస్ గతంలోనే డిమాండ్ చేసిందన్నారు. తెలంగాణ వాటాకు ఒక్క చుక్క నీరు కూడా నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటేనే అనుసంధానానికి అంగీకరిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 139 టీఎంసీల ప్రాజెక్టుల విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వార్ధా, సమ్మక్కసాగర్ తదితర ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు వెనక్కి వెళ్లడం ప్రభుత్వ వైఫల్యమేనన్నారు.




### రేవంత్ ప్రభుత్వంపై విమర్శలు

చంద్రబాబు తెలంగాణ నీటి ప్రయోజనాలకు భంగం కలిగించేలా లేఖలు రాస్తూ, సమావేశాల్లో చురుగ్గా వ్యవహరిస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం స్పందించడం లేదని హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ హక్కులను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలకే ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. తెలంగాణకు నష్టం కలిగించే ప్రతిపాదనలను కేంద్రం అంగీకరిస్తే రాష్ట్ర ప్రజలకు శాశ్వత అన్యాయం చేసినట్లేనని హెచ్చరించారు. రాష్ట్రానికి చెందిన 16 మంది ఎంపీలు ఈ అంశంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.

కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా కోరినా కేంద్రం పట్టించుకోలేదని, అలాంటప్పుడు తెలంగాణకు నష్టం కలిగించే ప్రాజెక్టును జాతీయ ప్రయోజనాల పేరుతో ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలపై తమకు ఎలాంటి ద్వేషం లేదని, అయితే తెలంగాణకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు.

### మోటార్లు నడిపితే కరువు ఉండేది కాదు

రాష్ట్రంలో కరువు పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని హరీశ్‌రావు ఆరోపించారు. ఎల్‌నినో ప్రభావంపై తొమ్మిది నెలలుగా హెచ్చరిస్తున్నా ముందస్తు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం నీటి కొరతను సాకుగా చూపుతూ వరి సాగు చేయవద్దని రైతులకు సూచించడం సరికాదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ కంటే తక్కువ వర్షపాతం నమోదైనా అక్కడ పంట విరామం ప్రకటించలేదని పేర్కొన్నారు.

దేవాదుల ప్రాజెక్టులో పది మోటార్లు నడపాల్సి ఉండగా మూడింటినే ఎందుకు నడిపారని ప్రశ్నించారు. శ్రీశైలంలో నీటి నిల్వలు ఉన్నప్పటికీ ఎత్తిపోతలు చేపట్టలేదని, ఐదు మోటార్లు ఉన్న కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోనూ మూడు మోటార్లను పరిమిత సమయం మాత్రమే నడిపారని ఆరోపించారు. కల్వకుర్తి ద్వారా 35 టీఎంసీలను ఎత్తిపోసే అవకాశం ఉండగా 13 టీఎంసీలకే పరిమితమయ్యారని విమర్శించారు. కన్నెపల్లి పంపుల వద్ద నీటిని ఎత్తిపోసి చెరువులు, చెక్‌డ్యాంలు, రిజర్వాయర్లను నింపే అవకాశం ఉన్నా ప్రభుత్వం వినియోగించుకోలేదన్నారు.

ఈ అంశాలపై వాస్తవాలను పరిశీలించేందుకు అఖిలపక్షాన్ని పంపుల వద్దకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. ఎన్ని మోటార్లు ఎన్ని గంటలు నడిపారు, ఎంత నీటిని ఎత్తిపోశారో పరిశీలిస్తే ప్రభుత్వ వైఫల్యం బయటపడుతుందని అన్నారు. ఏపీలోని కుప్పకానికి నీటిని తరలిస్తున్నారని, తెలంగాణలో మాత్రం రైతులు నీటి కోసం ఎదురుచూస్తున్నారని విమర్శించారు. 'ఏపీలో జలహారతి.. తెలంగాణలో కన్నీళ్ల హారతి' అని వ్యాఖ్యానించారు.

### ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలి

గోదావరి-కావేరీ అనుసంధాన ప్రాజెక్టులో తెలంగాణ ప్రయోజనాలను విస్మరించే ప్రతిపాదనలను వెంటనే ఉపసంహరించుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఇచ్చంపల్లి నుంచి నాగార్జునసాగర్ మీదుగా నీటి తరలింపునకు ప్రాధాన్యం ఇవ్వాలని, రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. నీటి లభ్యత, రాష్ట్రాల వాటాలు తేలకుండా మిగులు జలాల పేరుతో ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని తెలంగాణ హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చంద్రబాబుకు అనుకూలంగా వ్యవహరించడం మానుకొని రాష్ట్ర ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు ద్రోహం చేసే విధానాలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణరెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## దాండియా వేడుకల్లో విషాదం

### లైటింగ్ ట్రస్టర్లు కూలి విద్యార్థిని మృతి

- మరో విద్యార్థిని పరిస్థితి విషమం
- 20 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలు
- ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఘటన



రంగారెడ్డి, వెలుతురు అక్టోబర్ 17:

రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండల పరిధిలోని నాదర్‌గుల్‌లోని ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కాలేజీ ప్రాంగణంలో అత్యంత ఉత్సాహంగా జరుగుతున్న దాండియా సంబరాలు పెను విషాదాన్ని నింపాయి. వేడుకల కోసం ఏర్పాటు చేసిన భారీ లైటింగ్ సిస్టమ్ ఒక్కసారిగా కూలిపోవడంతో ఒక విద్యార్థిని ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మందికి పైగా విద్యార్థులు గాయపడగా, వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది.

### ఘటన వివరాలు ఇలా...

నవరాత్రి బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి కళాశాలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా దాండియా, సాంస్కృతిక వేడుకలను నిర్వహిస్తున్నారు. వందలాది మంది విద్యార్థులు నృత్యాలు చేస్తూ పండగ వాతావరణంలో గడుపుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించింది. వేదికపై అమర్చిన భారీ ట్రస్ట్ లైటింగ్, సౌండ్ సిస్టమ్ అకస్మాత్తుగా కుప్పకూలి కిందనున్న విద్యార్థులపై పడింది. ఈ ఊహించని ప్రమాదంతో సభా ప్రాంగణంలో ఒక్కసారిగా హాహాకారాలు, గందరగోళం చెలరేగాయి.

### మృతి చెందిన విద్యార్థిని సోనీ..

ఈ ప్రమాదంలో వనపర్తికి చెందిన సోనీ(18)గా గుర్తించారు. సీఎస్సి మొదటి సంవత్సరం చదువుతున్నది. మృతిచెందిన సోనీ సోదరి పరిస్థితి కూడా అత్యంత విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం మరో ఆసుపత్రికి తర లించారు. ఈ ఘటనలో దాదా పు 20 మందికి పైగా విద్యార్థులు గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా, మరొకరు కోమాలోకి వెళ్లినట్లు వైద్యులు వెల్లడించారు. తీవ్రంగా గాయపడిన విద్యార్థులను మెరుగైన వైద్యం కోసం తక్షణమే ఎల్బీనగర్‌లోని కామినేని ఆసుపత్రి, స్థానికంగా ఉన్న ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మిగతా విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి.

### సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి..

నాదర్‌గుల్ ఎంవీఎస్ఆర్ కాలేజీలో జరిగిన ఈ ఘోర ప్రమాదంపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యానికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

సమాచారం అందుకున్న వెంటనే కళాశాల యాజమాన్యం, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. లైటింగ్, సౌండ్ సిస్టమ్ ఏర్పాట్లలో నాణ్యతా లోపాలు, నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమనే కోణంలో ఆదిభట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.



## డిండి ఇపుడు కాకపోతే ఇంకెప్పటికీ కాదు

డాక్టర్ కంచుకట్ల సుభాష్
రాష్ట్ర కన్వీనర్ ఫ్లోరోసిస్
విముక్తి పోరాట సమితి
తెలంగాణ రాష్ట్రం





నల్లగొండ జిల్లా వెలుతురు అక్టోబర్ 17:

నల్గొండ జిల్లాలో గత ఆరేడు దశాబ్దాల నుండి ఫ్లోరోసిస్ రక్కసికి భలే ఎందరో జీవచ్ఛేవాళుగా మారి కాలగర్భంలో కలిసినారు కలిసిపోతున్నారు. శ్రీశైలం ఎడమ గట్టు స్వరంగం ద్వారా నల్గొండ జిల్లాకు త్రాగు సాగునీరు అందించుటకు 1980 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి టి .అంజయ్య శంకుస్థాపన చేసినారు నేటికీ ఆ స్వరము ప్రశ్నార్థకమే.

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా ఏదుల నుండి కృష్ణానది జలాలను తీసుకొని డిండి ప్రాజెక్టు ద్వారా గొట్టిముక్కుల కృష్ణరాయన్ పెల్లి మరియు శివన్నగూడెం ప్రాజెక్టుల ద్వారా మునుగోడు మరియు దేవరకొండ నియోజకవర్గం లోని మూడు లక్షల 50 వేల ఎకరాలకు త్రాగు, సాగునీరు అందించుటకు 2015 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించినాడు పట్టి ప్రాజెక్టు పనులు కూడా నత్తనడక నడుస్తున్నాయి. ఈ మధ్యకాలంలో నల్గొండ మరియు పాలమూరు జిల్లా ఆందోళనకరమైన ఒక వితండవాదం తెరమీదకు వచ్చినది.

ఎదుల రిజర్వాయర్ నుండి డిండికి నీరు ఇవ్వమని పుట్టిన రాజకీయ నాయకులు మిషనాల కులతో కూడిన మేధావి వర్గం పాలమూరులో ఒక ఉద్యమాన్ని లేవనెత్తినారు తెలంగాణ రాష్ట్రం ఆవిరిభవించినది నీళ్ల నిధులు నియామకాలు ఆ ఉద్యమ యొక్క నేపథ్యాన్ని మర్చిపోయి నోళ్ల తుంగలో తొక్కి నల్గొండకు నీళ్లు ఇవ్వమని అంటున్నారు అది ఎంతవరకు సమంజసము.

డిండిని యుద్ధప్రాతిపతికన ప్రాజెక్టుపూర్తి చేసి ఏదుల రిజర్వాయర్ నుండి మునుగోడుకు, దేవరకొండ నియోజకవర్గం గ్రామాలకు సాగు త్రాగునీరు అందించి పునరుజ్జీవం కల్పించాలి.

ఫ్లోరైడ్ శాశ్వతంగా పోవాలంటే డిండి ద్వారా కృష్ణానదినీళ్లు రావాల్సిందే.

ఎడారైన మునుగోడుకు - డిండి నీటితో పచ్చని పరిష్కారం.నల్గొండ బిడ్డలం నేరం ఏం చేసినాము నదుల నీళ్లకు నోచుకోని పాపం ఏం చేసినాం.

రెండు జిల్లాల మధ్య చిచ్చు వద్దు - ఇద్దరికీ కృష్ణా నీళ్లు ముద్దు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రెండు జిల్లాల ప్రజాప్రతినిధులను మంత్రులను అధికారుల సమావేశం ఏర్పాటు చేసి రెండు జిల్లాల మధ్యలో జరుగుతున్న కొట్లాటలను పరిష్కరించాలని డాక్టర్ కంచుకట్ల సుభాష్ రాష్ట్ర కన్వీనర్ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం తరఫున విజ్ఞప్తి చేస్తున్నాను. లేనియెడిలా నల్గొండ జిల్లా ఉద్యమాలకు పురిటిగడ్డ పోరుగడ్డ మరో తెలంగాణ ఉద్యమంగా రైతాంగ ఉద్యమాలు ప్రారంభం కాకముందే పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. పాలమూరు నల్గొండ బిడ్డలారా ఇప్పుడు మనము ప్రభుత్వాలపైన ఉద్యమాలు చేయకుంటే ఈసమస్య ఎప్పటికీ పరిష్కారం కాదని నల్గొండ రైతాంగ బిడ్డలకు విజ్ఞప్తి చేస్తున్నాను

కలిసి కొట్లాడుదాం రెండు ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేసుకుందాం. నల్గొండ ఫ్లోరైడ్‌ను పాలమూరు వలసలను శాశ్వతంగా నివారించుకుందాం.

## మరోసారి భగ్గుమన్న ఫ్రాన్స్..

(మొదటి పేజీ తరువాయి)

లియోన్‌లో పర్యాటక సమాచార కేంద్రానికి నిప్పుపెట్టగా, మార్సెయిల్‌లో పోలీస్ స్టేషన్, పలు దుకాణాలు ధ్వంసమయ్యాయి. తాజా ఘటనలతో ప్రధాన నగరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

### పెరుగుతున్న నిరసనల తీవ్రత

ఫ్రాన్స్ అంతర్గత వ్యవహారాల శాఖ సమాచారం ప్రకారం, శనివారం మధ్యాహ్నం నాటికి దేశవ్యాప్తంగా కనీసం 166 మందిని పోలీసులు అరెస్టు చేశారు. పారిస్ వెలుపలే 140 నిరసన కార్యక్రమాలు నమోదయ్యాయని, వాటిలో 30 వేల మందికిపైగా పాల్గొన్నారని అధికారులు తెలిపారు. అయితే, రాయిటర్స్ తాజా నివేదిక ప్రకారం మధ్యాహ్నం నాటికి అరెస్టుల సంఖ్య 272కు చేరింది. వివిధ నగరాల్లో విధ్వంసం, పోలీసులతో ఘర్షణలు చోటుచేసుకున్నాయి.

### ధరల పెరుగుదలపైనా ఆగ్రహం

తొలుత పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, కిక్కిరిసిన తరగతి గదులు, శిథిలావస్థలో ఉన్న భవనాలు, విద్యకు తగినన్ని నిధులు కేటాయించకపోవడం వంటి సమస్యలపై విద్యార్థులు ఉద్యమం ప్రారంభించారు. అనంతరం అధిక జీవన వ్యయం, ఇంధన ధరల పెరుగుదల, ప్రభుత్వ ప్రజాసేవల్లో కోతలు వంటి అంశాలపై అసంతృప్తి కూడా నిరసనల్లో కలిసింది. కార్మిక సంఘాలు మెరుగైన వేతనాలు, పింఛన్లు, ధరల తగ్గింపు కోసం ఉద్యమానికి మద్దతు ప్రకటించాయి. 2018లో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సాగిన 'ఎల్లో వెస్ట్స్' ఉద్యమాన్ని పునరుద్ధరించాలన్న పిలుపులూ సామాజిక మాధ్యమాల్లో విస్తరించాయి. విద్యాశాఖలో ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు అదనంగా 3,000 మంది తాత్కాలిక ఉపాధ్యాయులను నియమిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, విద్యార్థులు, ఉపాధ్యాయ సంఘాలు స్పందన సరిపోవడం లేదని విమర్శిస్తున్నాయి. నిరసనల సందర్భంగా పోలీసుల చర్యలపైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు, హింసకు పాల్పడకుండా శాంతియుతంగా నిరసన తెలపాలని అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ విజ్ఞప్తి చేశారు. విద్యారంగ సమస్యలతో మొదలైన ఉద్యమం ఇప్పుడు ప్రభుత్వంపై విస్తృత అసంతృప్తికి ప్రతీకగా మారడంతో ఫ్రాన్స్‌లో పరిస్థితులు ఎటు దారితీస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.






## రాష్ట్ర ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 17: పూలను దైవంగా భావించి పూజించే ఏకైక సంస్కృతి తెలంగాణ సొంతమని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌర వానికి,సంస్కృతి వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

బతుకమ్మ పండుగ మన అస్తిత్వానికి,మన తెలంగాణ జీవనశైలికి నిలువుటద్దం లాంటిదని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పండుగలు ఉన్నప్పటికీ,రంగు రంగుల పూలను పేర్చి, గౌరమ్మను కొలిచే ఈ అద్భుతమైన వేడుక మన నేల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటుతోందన్నారు. పూలను బతుకమ్మ రూపంలో పూజించడం ద్వారా మన పూర్వీకులు ప్రకృతితో మమేకమైన జీవన విధానాన్ని మనకు అందించారని,ఈ సాంప్రదాయాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.

# కరెన్సీ నోట్లతో కాళరాత్రిదేవి అవతారం





## 7వ రోజు మహాశక్తి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

- అమ్మవారిని దర్శించుకున్న కరీంనగర్ సెషన్స్ జడ్జి
- ప్రత్యేక పూజలు నిర్వహించిన కరీంనగర్ మహిళా కార్పొరేటర్లు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, వెలుతురు అక్టోబర్ 17:**

దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7వ రోజైన శనివారం నాడు శ్రీ మహాశక్తి ఆలయంలో శ్రీ మహాలక్ష్మీ దేవి (కాళరాత్రి) అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కరెన్సీతో నిజ పాద దర్శన రూపంలో ప్రత్యేకంగా అలంకరించిన శ్రీ మహాలక్ష్మీ దేవిని చూసిన భక్తులు పరవశించిపోయారు. వేలాది మంది భక్తుల రాకతో మహాశక్తి ఆలయం కిటకిటలాడుతోంది. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు పూజలు నిర్వహించడంతో పాలు అమ్మవారి సేవలో తరించారు. ఆలయానికి వచ్చిన భక్తులను కలుసుకుంటూ వారితో ముచ్చటించారు.క సాయంత్రం 6 గంటలకు శ్రీ లక్ష్మీ సాహస్ర పారాయణం విన్పించారు. అనంతరం బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వర శర్మ పండితులు"శ్రీ భాగవత వైభవం" వివరిస్తూ ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు కరీంనగర్ జిల్లా సెషన్స్ జడ్జి ఎస్.శివకుమార్ ఈరోజు ఉదయం శ్రీ మహాశక్తి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు కాసేపట్లో మహాశక్తి ఆలయంలో దాండియా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు భారీ ఎత్తున భక్తులు తరలివస్తున్నారు.

# తాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యత

**ఎల్‌నినో ప్రభావం ఎంత తీవ్రంగా ఉన్నా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం**

- అత్యవసర పంపులు సిద్ధం చేయాలి.. పైప్‌లైన్ లీకేజీలను తక్షణమే అరికట్టాలి
- నవంబర్ మొదటి వారంలో జిల్లా కలెక్టర్లతో సమీక్షలు
- 23న సింగూరు రిజర్వాయర్‌పై ప్రత్యేక సమావేశం : మంత్రి సీతక్క



**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17:**

ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు ఎలా ఉన్నా రాష్ట్రంలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేస్తున్నామని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. తాగునీటి అవసరాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ మంచినీటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు.

ఎర్రమంజిల్‌లోని గ్రామీణ తాగునీటి సరఫరా కార్యాలయంలో శని వారం మంత్రి సీతక్క ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తాగునీటి సరఫరాపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రిజర్వాయర్ల వారీగా నీటి నిల్వలు, ప్రస్తుత తాగునీటి సరఫరా పరిస్థితులు, రానున్న వేసవిలో ఎదురయ్యే అవసరాలు, వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్, ఈఎన్ సి కృపాకర్ రెడ్డి, వివిధ స్థాయిలకు చెందిన చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

### తాగునీటికే మొదటి ప్రాధాన్యత

నవంబర్ 1వ తేదీలోపు సాగునీటి అవసరాలు తీరిన అనంతరం రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించేలా ప్రణాళిక రూపొందించాలని మంత్రి సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు డెడ్ స్టోరేజీ స్థాయికి చేరినా సరఫరాకు ఆటంకం కలగకుండా అత్యవసర పంపులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అవసరమైన పంపులను సమీకరించి కనీసం 100 పంపులను అందుబాటులో ఉంచాలని, పనిచేయని పంపులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్పష్టం చేశారు.

### గ్రామస్థాయి నుంచే వేసవి కార్యాచరణ

రానున్న యాసంగి సీజన్‌లో ఆరుతడి పంటలకు ప్రాధాన్యతనిచ్చేలా రైతులకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. నవంబర్ మొదటి వారంలో జిల్లా కలెక్టర్లతో కలిసి గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు సమీక్షలు నిర్వహించి వేసవి కార్యాచరణను వేగవంతం చేయాలన్నారు. రెండో వారంలో మండల స్థాయిలో తాగునీటి అవసరాలపై అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

### పైప్‌లైన్ లీకేజీలపై నిర్లక్ష్యం వద్దు

అందుబాటులో ఉన్న నీటిని ప్రతి చుక్కా విలువైనదిగా భావించి పొదుపుగా వినియోగించుకోవాలని మంత్రి సీతక్క అన్నారు. తాగునీటి పైప్‌లైన్లలో లీకేజీలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని, ఇతర శాఖలు రోడ్డు మరమ్మతులు, నిర్మాణ పనులు చేపట్టే సమయంలో తాగునీటి పైప్‌లైన్లు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పనుల కారణంగా పైప్‌లైన్లు దెబ్బతింటే సంబంధిత శాఖలే బాధ్యత వహించేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### అత్యవసర నిధులతో తక్షణ చర్యలు

తాగునీటి సమస్యలు తలెత్తే ప్రాంతాల్లో ఆలస్యం లేకుండా చర్యలు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ల వద్ద అందుబాటులో ఉన్న అత్యవసర నిధులతో పాటు ఎస్డిఎఫ్ నిధులను కూడా నిబంధనల ప్రకారం వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. ఎక్కడైనా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే స్పందించేలా కంటింజెన్సీ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

### సింగూరు ప్రభావిత జిల్లాలపై ప్రత్యేక సమీక్ష

సింగూరు రిజర్వాయర్ మినహా ఇతర రిజర్వాయర్లలో తాగునీటి అవసరాలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన నీటి నిల్వలు ఉన్నాయని మంత్రి తెలిపారు.సింగూరు రిజర్వాయర్‌పై ఆధారపడిన జిల్లాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఈ నెల 23న ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ముందస్తు ప్రణాళికలు, నీటి వనరుల సమర్థ వినియోగం, నిరంతర పర్యవేక్షణతో రానున్న వేసవిలోనూ ప్రజలకు మంచినీటి సమస్యలు రాకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## బతుకమ్మ వారసత్వాన్ని భావితరాలకు అందించాలి

- హైదరాబాద్ ప్రెస్ క్లబ్ బతుకమ్మ వేడుకల్లో మంత్రి సీతక్క




పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప ఆస్తి, పండుగలు, సంప్రదాయాలు, ఆచారాలు సాంస్కృతిక విలువలు వంటి బతుకమ్మ పండుగను భావితరాలకు అందించాలని పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆవరణలో శుక్రవారం నాడు నిర్వహించిన బతకమ్మ పండుగ సంబరాలకు మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై మహిళలతో బతుకమ్మ ఆడారు. మన పూర్వీకులు అందించిన ఈ బతుకమ్మ పండుగ సంబరాలను మరింత సంప్రదాయంగా జరుపుకోవాలని ఆమె తెలంగాణ ఆడపడుచులకు పిలుపునిచ్చారు. బతుకమ్మ వంటి సంప్రదాయ వారసత్వాన్ని ముందు తరాలకు అందించాలన్న సీతక్క ఈ సందర్భంగా బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ బతుకమ్మ వేడుకల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. విజయకుమార్ రెడ్డి, రమేష్ వరికుప్పల, ఉపాధ్యక్షులు అత్తలూరి అరుణ, ఏ .రాజేష్, జాయింట్ సెక్రటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్ధిల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఉమాదేవి, రాజేశ్వరి కళ్యాణం, మర్యాద రమాదేవి, రచన ముదుంబై, ఎన్. శ్రీనివాసరెడ్డి, అశోక్ దయ్యాల,అమిత్ బట్టు , సైకాలజిస్ట్ డాక్టర్ ఛాయా లత సహ సీనియర్ మహిళా జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు వేడుకల్లో పాల్గొన్నారు.



## హుస్నాబాద్‌కు కబడ్డీ అకాడమీ మంజూరు కావడం సంతోషకరం

**జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17:**

హుస్నాబాద్ నియోజకవర్గానికి కబడ్డీ అకాడమీ మంజూరు కావడం పట్ల హుస్నాబాద్ క్రీడా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కబడ్డీ అకాడమీ మంజూరుకు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు క్రీడా అసోసియేషన్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ కోచ్ కృష్ణను మంత్రి అభినందించి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, హుస్నాబాద్ నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి కబడ్డీ అకాడమీ ఎంతో దోహదపడుతుందని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి, వారికి సరైన శిక్షణ, అవసరమైన సదుపాయాలు కల్పించడం ద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులను తయారు చేయవచ్చని పేర్కొన్నారు.

హుస్నాబాద్ ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి, యువ క్రీడాకారులను ప్రోత్సహించడానికి అవసరమైన సహకారం అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# రద్దీకి అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు

- ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి : మంత్రి పొన్నం ప్రభాకర్
- బతుకమ్మ, దసరా నేపథ్యంలో మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలి



**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17:**

బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.

పండుగల నేపథ్యంలో ఆర్టీసీ చేపట్టిన ప్రత్యేక బస్సుల నిర్వహణ, ప్రయాణికుల రద్దీ నియంత్రణ, ఇతర ఏర్పాట్లపై మంత్రి ఎప్పటికప్పుడు ఆర్టీసీ ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్నారు. ఈ క్రమంలో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడీలు, రీజినల్ మేనేజర్లు (ఆర్ఎంలు), ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ఈ మూడు రోజులు బస్సుల్లో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, రద్దీకి అనుగుణంగా అవసరమైన బస్సులను అందుబాటులో ఉంచాలని మంత్రి సూచించారు. ఏయే మార్గాల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉందో ఎప్పటికప్పుడు గుర్తించి, ఆయా రూట్లలో అదనపు బస్సులను నడిపేలా ఆపరేషన్స్ నిర్వహించాలని ఆదేశించారు.

దసరా పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 7 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ నెల 10వ తేదీ నుంచి ప్రత్యేక బస్సుల నిర్వహణ చేపట్టామని, ఇప్పటివరకు బస్సుల నిర్వహణ విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే బస్‌స్టేషన్లలో ఆర్టీసీ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని మంత్రి ఆదేశించారు. ప్రయాణికులకు బస్సుల లభ్యత, రాకపోకల విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. బస్‌స్టేషన్లలో తాగునీరు, విశ్రాంతి వసతులు, పారిశుధ్యం, భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రయాణికుల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించాలని, రద్దీ నియంత్రణలో సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. దసరా పండుగ ముగిసిన అనంతరం ప్రయాణికులు ఒకేసారి తిరుగు ప్రయాణం చేసే అవకాశం ఉన్నందున, ఆ రద్దీని ముందుగానే అంచనా వేసి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

తిరుగు ప్రయాణంలో ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉండే పరిస్థితులు రాకుండా అవసరమైన రూట్లలో అదనపు బస్సులను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఆర్టీసీ ఎండీ నుంచి క్షేత్రస్థాయి అధికారుల వరకు అందరూ అప్రమత్తంగా ఉండి, ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించాలని మంత్రి స్పష్టం చేశారు. పండుగల సందర్భంగా ప్రజలు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా పండుగ జరుపుకునేందుకు సొంత ఊళ్లకు వెళ్తున్న నేపథ్యంలో, వారి ప్రయాణానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఆర్టీసీ అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

## ఆడపడుచులందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**- మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 17:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని రాష్ట్రంలోని ఆడపడుచులందరికీ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ పండుగ మన రాష్ట్ర అస్తిత్వానికి, పూల పండుగ ప్రత్యేకతకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ 9 రోజుల పాటు పూలతో పూజించి బతుకమ్మ ఆట పాటలతో మహిళలు ఐకమత్యంతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని ప్రపంచానికి చాటిచెబుతుందని తెలిపారు. ఈ సద్దుల బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా సంతోషాలు నింపాలని, తెలంగాణ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు కలగాలని ఆకాంక్షించారు. మహిళలు, యువతులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా పండుగను జరుపుకోవాలని కోరారు. తెలంగాణ సంప్రదాయాలను, సంస్కృతిని భావితరాలకు అందించేలా బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.





## విజయ్ దేవరకొండ దంపతులకు భట్టి ఆతిథ్యం

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నివాసానికి సినీ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న దంపతులు విచ్చేశారు. వివాహం తర్వాత తెలంగాణలో తొలి దసరా పండుగ జరుపుకుంటున్న రష్మికకు భట్టి విక్రమార్క దంపతులు ప్రత్యేకంగా రూపొందించిన బతుకమ్మ చీరను దసరా కానుకగా అందజేశారు. - హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 17

# సద్దుల బతుకమ్మ సంబరాలకు సర్వం సిద్ధం!

- ట్యాంక్‌బండ్‌పై పూల పండుగకు ఘనంగా ఏర్పాట్లు
- ఏర్పాట్లపై మంత్రి జూపల్లి సమీక్ష
- లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం
- 700 మంది కళాకారులతో సాంస్కృతిక సంరంభం.. కనువిందు చేయనున్న లేజర్ షో
- హాజరుకానున్న సినీ తారలు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న



**హైదరాబాద్, వెలుతురు, అక్టోబర్ 17 :**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పే సద్దుల బతుకమ్మ వేడుకలకు ట్యాంక్‌బండ్ ముస్తాబవుతోంది. పూల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ట్యాంక్‌బండ్ పరిసరాల్లో పండుగ శోభ ఉట్టిపడేలా ఏర్పాట్లు చేస్తున్నారు. రేపు సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు వేడుకలు జరగనున్నాయి.

### ఏర్పాట్లపై మంత్రి జూపల్లి సమీక్ష

సద్దుల బతుకమ్మ వేడుకల నిర్వహణపై పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

### తెలంగాణ కళారూపాల ప్రదర్శన.. 700 మంది కళాకారులు

తెలంగాణ కళలు, జానపద సంప్రదాయాల వైభవాన్ని ప్రతిబింబించేలా 700 మంది కళాకారులతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని చాటిచెప్పే కళారూపాలు, జానపద ప్రదర్శనలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

### లేజర్ షో.. సినీ తారల సందడి

సద్దుల బతుకమ్మ సంబరాల్లో లేజర్ షో కనువిందు చేయనుంది. సినీ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వేడుకలకు హాజరుకానున్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రత్యేక కార్యక్రమాలతో ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ సంబరాలు సందడిగా సాగనున్నాయి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITOR G BAKKA YADAIAH, R.N.I. TEL TEL/2019/78609. Cell: 91773 87328, Email: velthurunewspaper@gmail.com